# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 27, జూలై 2025 | 16 పేజీలు





## నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు

16వ పేజీలో...



## రైతులపై ఎరువుల..

# భారం

- పెరిగిన ధరలతో పెరుగుతున్న పెట్టుబడి
- పంటల సాగు ప్రణాళిక ఖరారు
- ఊపందుకున్న వానాకాలం వ్యవసాయ పనులు
- ఎరువుల కొరత లేకుండా చర్యలు



నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులకు జలకళ సంతరించుకుంది. భూగర్భ నీటిమట్టం పెరిగింది. భూమిలో తేమ శాతం కూడా పెరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీరు కూడా విడుదల చేశారు. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. దుక్కులు దున్ని కరిగట్లు చేశారు. నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధంగా ఉన్నాయి. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలు కూడా వేశారు. వర్షాలకు వచ్చిన వరదలతో వ్యవసాయ భూములు నీటితో మునిగిపోయాయి. తిరిగి భూములను దున్ని కరిగట్టు చేసి వెదజల్లే పద్ధతిలో విత్తనాలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలతో వచ్చిన వరదలకు రైతులు కొంతమేరకు నష్టపోయారు. ఈ క్రమంలో పెట్టుబడి కూడా పెరగనుంది. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రైతులకు కాంప్లెక్స్ ఎరువులు భారంగా పరిణమించింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

2 లో..

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న..

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు

**ఎక్కువ నూనె, టేస్టీ సాల్ట్‌తో గుండెకు ప్రమాదం**

- అనుమతులు లేకుండానే చలామణి
- చిరుతిల్లు ప్రమాదం అంటున్న నిపుణులు



మసాలా,గసాలటేస్టీ సాల్ట్, ఆహా!...వాసనకే నోరూరుతుంది.,వేడి వేడిగా ఇస్తారు,రుచికరంగా ఉంటుంది డబ్బు పోయినా పర్వాలేదు కానీ సమయానికి కడుపు నిండుతుంది ఇది!! ఫాస్ట్,ఫుడ్' సెంటర్లలో లభించే ఫాస్ట్ ఫుడ్ అయితే ఫాస్ట్ ఫుడ్ అనే బదులు ,ఫాస్ట్,"ఫాయిజన్", అనాడమే సరైనదంటున్నారు డాక్టర్లు. కరకగూడెం, ప్రభాతవార్త:

2వ పేజీలో...

## పోలీసులను ఆశ్రయించిన యువతి

- బాధిత యువతికి ధైర్యంగా నిలిచిన 'వార్తా' కథనాలు...
- పోలీసులపై నమ్మకంతో డీఎస్పీని ఆశ్రయించిన బాధిత యువతి
- పోలీసుల విచారణతో బయటపనున్న వాస్తవాలు...!!




2లో.

కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త: "తాను మనస్ఫూర్తిగా నమ్మి... అడిగినంత డబ్బులు ఇచ్చి తనకు తోడూ నీడగా కడవరకు ఉంటాడని భావించిన వాడు మధ్యలోనే పరారైపోవడంతో మోసపోయానని తెలుసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే యువతికి 'వార్తా' దినపత్రికలో వచ్చిన కథనాలు ధైర్యాన్ని ఇచ్చాయి... పెద్దమనుషుల సమక్షంలో




## రైతులకు భారమైన ఎరువు

(మొదటి పేజీ తరువాయి..)

అంతర్జాతీయ మార్కెట్లో ఫాస్పరస్, పొటాష్ ధరల పెరుగుదల తో కంపెనీలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఈ సంవత్సరం కూడా పెంచాయి. ఎరువుల రకాన్ని బట్టి బస్తాకు గరిష్టంగా 150 రూపాయల వరకు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులపై అదనపు భారం పడింది. ఒక విధంగా చెప్పాలంటే కోట్లలో భారం పడినట్లుగా చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం సాగు ప్రణాళిక ఖరారైంది. కానీ ఎరువుల భారం రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయనుంది. వీటితోపాటు పత్తి, కంది, వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి, చెరకు, ఆయిల్ ఫామ్ తో పాటు పండ్లు, కూరగాయలు కూడా సాగు చేసే ఎకరాలను ప్రణాళికలో పొందుపరిచారు. రైతులు డిఏపి, యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. యూరియా పైనే కేంద్ర ప్రభుత్వం నియంత్రణ ఉంది. కాంప్లెక్స్ ఎరువుల లో రాయితీ లేకపోవడంతో ఆయా కంపెనీలు తయారీ ఖర్చు ఆధారంగా ధరలు నిర్ణయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి 202013 రకం గత సంవత్సరం 1300 రూపాయలు ఉండగా ఈ సంవత్సరం 1350 కి పెరిగింది.143514 గత సంవత్సరం 1650 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1800 రూపాయలకు పెరిగింది. 102626 గత సంవత్సరం 1570 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1720 రూపాయలకు పెరిగింది. యూరియా 45 కిలోల బస్తా తయారీకి 1614 రూపాయలు ఖర్చు కాగా కేంద్రం బస్తాకు రూ.1357.50 రాయితీ భరించి రైతులకు రు 266.50 కు అందిస్తుంది. కాంప్లెక్స్ ఎరువుల తయారీలో పొటాష్, ఫాస్పరస్ దేశీయంగా లభించక విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో బస్తాకు 50 రూపాయల నుంచి 150 రూపాయల వరకు పెరిగింది. ఈ క్రమంలో రైతులపై భారం పడనుంది. ప్రభుత్వ మాత్రం రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచామని ప్రకటించినప్పటికీ ధరలు పెరగడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ అధికారులు కూడా సూచిస్తున్నారు. దీంతో అధిక దిగుబడి సాధించవచ్చు అని పేర్కొంటున్నారు. రైతులకు గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. వర్షాలు బాగా కురుస్తుండడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేసిన ప్రణాళిక కంటే ఎక్కువ ఎకరాలలో వరి సాగు చేసే అవకాశం ఉంది. యూరియా కూడా అనుకున్న దానికంటే ఎక్కువగానే ఉపయోగించవచ్చు. ఇప్పటికే యూరియా లైసెన్సుడు ఎరువుల షాపులలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో కూడా రైతులు తీసుకుంటున్నారు. సరిపడా అందుబాటులో ఉంచామని అధికారులు పేర్కొన్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు..

(మొదటి పేజీ తరువాయి..)

మండలంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సాయంత్రం కాగానే మొత్తం కిక్కిరిసిపోతూ ఉంటాయి. ఎటు చూసినా గుమ గుమలాడే వంటకాలతో యువత మనసులను దోచుకుంటున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు. వెజ్ నాన్ వెజ్ రకరకాల వంటలు చేస్తూ వచ్చే కస్టమర్లకు వడ్డిస్తుంటారు.కానీ ఎప్పుడో ఒకసారి తినే దానికి,రోజు తినే దానికి తేడా ఉంటుందని అంటున్నారు డాక్టర్లు.ఫాస్ట్ ఫుడ్ వలన రోగాల బారిన పడటం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.దీని వలన గుండె, కొలెస్ట్రాల్,బిపి, షుగర్,కిడ్నీ,కాలేయం,తదితర అవయవాల పై కొవ్వు పెరిగి పేరాలసిస్,హార్ట్ స్టోక్,తెప్పిస్తుంది.ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వినియోగించే నూనె పామాయిల్ అది కూడా మోతాదుకు మించి ఎక్కువ రుచికరంగా ఉండేందుకు వండే పదార్థాలలో వేస్తున్నారు. పదార్థాలు రుచికరంగా ఉండేందుకు దానిలో టేస్టీ సాల్ట్, ను తగినంత కలుపుతారు. ఈ టెస్ట్ సాల్ట్ వలన గుండె పనితీరు దెబ్బతింటుంది. బీపీ పెరుగుతుంది.. ఇక నూనెతో రక్తంలో కోలెస్ట్రాల్ ఎక్కువై ఆయాసం పెరిగే అవకాశం ఉంటుంది.ఫలితంగా గుండె ఊపిరితిత్తుల పై అధిక మొత్తంలో ప్రభావం చూపే ప్రమాదముంది. ఫుడ్‌లో వేసే రసాయనాలు చాలా ప్రమాదకరం. రోజూఇలాంటి తిండికి అలవాటు పడితే అజీర్ణం,అల్సర్, పెద్ద పేగుకు వ్యాధి, కిడ్నీ లో రాళ్లు , మూత్రపిండాల పనితీరుపై దెబ్బ తినడం, ఛాతీలో మంట, మూత్రంలో మంట, వాంతులు,విరేచనాలు, తలనొప్పి తదితర సమస్యలు చుట్టుముడతాయి. – అనుమతులు లేకుండానే.మండల కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా హోటళ్లు, పాస్టుఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి. వీటిలో తయారు చేసే భోజన సామగ్రి, నూనె నాణ్యత విషయాలు సరుకులతో వంటకాలు చేస్తున్నారనే ప్రచారం ఉంది. చాలా హోటళ్లకు కనీసం , గ్రామ పంచాయతీల అనుమతి కూడా లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై సంబంధిత అధికారులు పంటించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.ఇదే అదునుగా చూసుకొని వ్యాపారులు కల్తీ వస్తువులతో ఫస్ట్ ఫుడ్ సెంటర్ లు ,హోటళ్లు నడిపిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. – ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కరువు .కరకగూడెం మండలం లో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం.హోటళ్లు, బేకరీలు, పాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఇతర ఆహార పదార్థాల షాపులను తనిఖీ చేయాల్సి ఉన్నా అధికారుల జాడ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మార్కెట్‌లో నాణ్యత లేని సరుకులు, ఇతర ఆహార పదార్థాలు జోరుగా విక్రయిస్తుండటంతో వాటిని కొనుగోలు చేస్తున్న ప్రజలు అనారోగ్యం పాలై ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలం లో తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు. – ఆరోగ్యానికి హానికరం. ( డా.రవితేజ ప్రభుత్వ వైద్య అధికారి కరకగూడెం.)ఫాస్ట్ ఫుడ్స్ పై యువత అవగాహన కలిగి ఉండాలి. సరదా, రుచికరం కోసం తింటున్నారు. కానీ అది రాత్రి వేళ జీర్ణం కావడానికి అవయవాలు ఎంతో పని చేయాలి..ఫాస్ట్ ఫుడ్ ల వల్ల ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఆల్కహాల్, సిగరెట్ ఎంత ప్రమాదమో,అంతటి ప్రమాదం ఫాస్ట్ ఫుడ్. అన్ని అవయవాలపై ఫాస్ట్ ఫుడ్ ప్రభావం చూపుతుంది. 3540 సంవత్సరాల తరువాత ఫాస్ట్ ఫుడ్ ప్రభావం అధికంగా కనిపిస్తుంది.ఇలా అనారోగ్యం బారిన పడిన వారు నిత్యం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నరూ.అందువల్ల బయట తినుబండారాలు తోటి ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది.

## పోలీసులను ఆశ్రయించిన యువతి..

(మొదటి పేజీ తరువాయి..)

పంచాయతీ పెట్టినా కానీ తాను ఇచ్చిన డబ్బులు తనకు తిరిగి రాకపోగా పరువు పోయిందని మనోవేదన చెందుతున్న ఆమెకు 'వార్తా' కథనాలు మనోధైర్యాన్ని ఇచ్చాయి. పోలీసులను ఆశ్రయిస్తే ఖచ్చితంగా న్యాయం జరుగుతుందనే మార్గాన్ని చూపించాయి.. దీంతో బాధిత యువతి ఆ మనోవేదనను వీడి తాను ఎక్కడికి వెళ్తే న్యాయం జరుగుతుందో అక్కడికి వెళ్లేందుకు నిర్ణయించుకొని ఒక అడుగు ముందుకేసింది. ఇందులో భాగంగా శనివారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌ను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులే తనకు న్యాయం చేస్తారని దృఢంగా నమ్మి పోలీస్ ఠాణా మెట్లు ఎక్కినందుకు కొంత ఊరట లభించినట్లైంది. అయితే బాధితురాలి కథనం విన్న డీఎస్పీ ఇది చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందికాబట్టి చుంచుపల్లి పోలీసులను కలవాలని చెప్పారు. ఇది తాజాగా జరిగిన పరిణామం...

**– బాధిత యువతికి ధైర్యంగా నిలిచిన 'వార్తా' కథనాలు...**

ఎలాంటి చదువుసంధ్యా లేని వారు మోసగాళ్ల వలలో పడటం సర్వసాధారణమే కానీ... ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో ఉన్న వారు కూడా ఇలాంటి మాయగాళ్ల ఉచ్చులో ఈజీగా పడటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కోవమే చెందినదే ఈ సంఘటన. యువతి ఉన్నత చదువులు చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. అయితే తనను పెళ్లి చేసుకుంటానని, తాను బ్యాచిలర్ అని, పాల్వంచలో తమకు వ్యాపారం ఉందని నమ్మబలికాడు. తీరా ఆ యువతి తన మాయలో పడిందని భావించిన సదరు వ్యక్తి తన వివాహిత జీవితాన్ని కూడా కప్పి పుచ్చి ఆమెతో మాయ ప్రేమను చూపించి కపట బుద్ధితో ఆమె వద్ద నుంచి ఎలాగైనా డబ్బులు లాక్కోవాలని చూశాడు. అనుకున్న విధంగానే వందలు కాదు... వేలు కాదు... లక్షలు కాదు... ఏకంగా కోటి రూపాయల కంటే ఎక్కువే దోచుకున్నాడు. చివరికి తనకేమీ తెలియదన్నట్టు చేతులెత్తేసాడు. దీంతో ఆ యువతి తాను మోసపోయానని భావించి పెద్దమనుషులను ఆశ్రయిస్తే తాను డబ్బులు ఇచ్చేస్తానని ఒప్పుకున్నాడు.. అయినా కానీ ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు.. ఇచ్చిన డబ్బులు రాక... పరువు పోయిందని భావించి ఆ యువతి కుంగి పోతోంది... ఈ విషయాలను 'వార్తా' దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. యువతికి న్యాయం చేయాలని కథనాలు ప్రచురించడంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దీనిపై ఆరా తీశారు. దీంతో ఆ యువతికి కొంత భరోసా వచ్చినట్లైంది. తనకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని వార్తా కథనాలు కల్పించింది. దీంతో సదరు యువతి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించింది.

ఈ విషయంపై కొత్తగూడెం డీఎస్పీని వివరణ కోరగా.. బాధిత యువతి, కుటుంబ సభ్యులు తనను కలిసిన విషయం వాస్తవమే అని అన్నారు. అయితే వారి వర్షన్ విన్న తర్వాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని, అక్కడికి వెళ్లాలని చెప్పారు. అయితే దీనిపై విచారణ చేస్తామని చెప్పారు.



## ఎంసీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ దంపతులు

- పసివాణ్ణి లాలించిన కలెక్టర్ సతీమణి
- భావోద్వేగానికి గురైన కలెక్టర్ దంపతులు
- మానవత్వంగా వ్యవహరించాలని హితవు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కళ్ళు తెరవని పసిబిడ్డను మానవత్వం, కనికరంలేని ఓ తల్లి వదిలి వెళ్ళిపోతే విషయం తెలిసిన ఓఅమ్మ మనసు ఆబిడ్డ పైకి లాగింది...బిడ్డ ఆరోగ్యం ఎలాఉందో... ఒక్కసారి ఆ బిడ్డను చూడాలని... ఒక్కసారి తన వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆ అమ్మ ఆ అమ్మ మరెవరో కాదు.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సతీమణి డాక్టర్ సయ్యద్ అమ్రిన్. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో 9రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన నవజాత మగశిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య పర్యవేక్షణలో ఉన్న విషయం తెలిసిందే...శుక్రవారంరాత్రి ఆ పసిబిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసీహెచ్‌ను సందర్శించారు.ఆ బిడ్డ ను చూడాలని ఆనాడే.. కలెక్టర్ దంపతులు అనుకున్నప్పటికి.... అప్పుడే పుట్టిన బిడ్డ అందులోను.. ఎలాంటి కనీస వైద్యంఅందని ఆ బిడ్డకి ఇన్ఫెక్షన్‌లు సోకే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మెరుగైన వైద్యం అందిన తరువాత శుక్రవారం రాత్రి బిడ్డను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసీహెచ్‌కి వచ్చారు.ముందుగా శిశువును కలెక్టర్ సతీమణి కాసేపు తన వొడిలోకి తీసుకోని లాలించింది. తాను కూడా ఒక చిన్నారికి తల్లి కదా.. పసిబిడ్డకి తల్లి అవసరం ఎంత అవసరమో తెలుసుకొని... బావోద్వేగానికి లోనఅయ్యింది. ఎంతో ముద్దుగా ఉన్న ఆబిడ్డను చూసి.. ఓపక్క సంతోషంతో మరోపక్క బాధతోనే బిడ్డకు తానే స్వయంగా అమ్మగా పాలు తాపించింది. బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని, అలాంటి బిడ్డలను అనాథగా వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు.అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితి, చికిత్సపరమైన వివరాలను డాక్టర్లు, వైద్యసిబ్బందితో కలెక్టర్ దంపతులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే ఉయాలలో వదిలి వెళ్లాలని వారి వివరాలను గొప్యంగా పెట్టడం జరుగుతుందని, అంతేగాని ఎక్కడ పడితే అక్కడ పసి బిడ్డలను వదలడం సమంజసం కాదన్నారు. ప్రతీజీవికి జీవించే హక్కు ఉంటుందని, పిల్లలు అవసరం లేనివాళ్ళు నవజాత శిశువులని ఊయలలో వదిలేయలని అధికారులు అక్కున చేర్చుకొని ప్రభుత్వం వారికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు.అలాగే, ఎవరికైనా పిల్లల్ని అప్పగించాల్సిన పరిస్థితి ఉంటే చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డీసీపీయు)ని సంప్రదించవచ్చని, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను అనుసరించవచ్చని తెలిపారు.పిల్లలను అనధికారికంగా దత్తత ఇవ్వడం/తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం –2015 ప్రకారం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గరిష్టంగా 3సంవత్సరాల జైలుశిక్ష లేదా ఒకలక్ష జరిమాన విధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి. ఫ్లోరెన్స్, డా.యశ్వంత్ పెడియాట్రిషన్, నీలిమ నర్సింగ్ ఆఫీసర్ (ఎంసీహెచ్), డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీఓ) రవికాంత్, చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం -అదుపుతప్పి బుల్లోరా వాహనం బోల్తా

**- సింగిల్ రోడ్డు కారణమే**
**-ఇలాంటి ప్రమాదాలు వాహనాల వల్లే**
**-ఎన్నో ప్రాణాలు గాలిలో**
**- ఇంకా డబుల్ రోడ్డు మోక్షం ఎన్నడు**
**-ఈ రహదారికి ముగ్గురు శాసనసభ్యులుపట్టించుకునేది ఎన్నడో**



*ఆళ్లపల్లి జూలై 26 ప్రభాతవార్త:*

బుల్లోరా అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే శనివారం మర్కోడు నుండి ఆర్టీసీ బస్సు ఉదయం 6 గంటలకు బయలుదేరి వెళుతున్న సమయంలో సిద్ధారం రాయిపాడు మధ్య అటవి మార్గంలో మూలమలుపు ఉండడంతో బుల్లోరా ఆర్టీసీ బస్సు ఒకేసారి ములమలుపు వద్ద ఎదురెదురు కావడంతో సింగిల్ రోడ్డు రహదారి అవడంతో ప్రాణాలను కాపాడేందుకు బుల్లోరా అదుపుతప్పి లోయలో బోల్తాపడటంతో పెను ప్రమాదం తప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మండల కేంద్రం ఆళ్లపల్లి వరకు సింగిల్ రోడ్డు రహదారిలో తరసు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాహనాలు నడిపే వ్యక్తులు ఆవేదన చెందుతున్నారు. ప్రజలు మా రహదారిని మా గ్రామాలను పట్టించుకునే వారు ఎవరూ లేరని ఓట్లు సమయం వస్తేనే తప్ప అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ఎవరూ కన్నెత్తి చూసిన పాపాన లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఆనాటి కాలం నుండి ఈ సింగిల్ రోడ్డే తప్ప మారుతున్న కాలంలో ఆనాటి రోజులలో వాహనాలు గ్రామానికి ఒకటి రెండు ఉండేటివని రవాణా సౌకర్యం తక్కువ ఉండటం వలన ప్రమాదాలు జరగక పోయేవని అన్నారు.ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి గ్రామంలో వాహనాలు పెరగడంతో ఎక్కువగా ఈ సింగిల్ రోడ్డు రహదారిలో వాహనాల రవాణా సౌకర్యం ఎక్కువ రద్దీగా పెరగడంతో ఈ సింగిల్ రోడ్డు రహదారి మార్గాన్నే పట్టణ ప్రాంతాలకు వెళ్లి వస్తున్నామని ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వాహనాలు నడపాల్చి వస్తుందని మార్గ మధ్యలో ఈ సింగల్ రోడ్డు పక్కనే అడవి ఉండటం వలన రోడ్డు పక్కనే వృక్షాలు ఎక్కువగా ఉండటం వలన మూలమలుపులు వద్ద ఎదురెదురుగా వచ్చి పోయే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని సింగల్ రోడ్డు మరమత్తులు చేశారే తప్ప సంబంధిత అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని వాహనాల ప్రమాదాల వల్ల ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలు ఉన్నాయని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితి ఏర్పడిందని చాలామంది యువకులే ప్రమాదాల వల్ల ప్రాణాలు విడిచారని ప్రతిమండలానికి డబుల్ రోడ్డులు ఉన్నాయని మా మండలానికి ఇంకెన్నడు డబుల్ రోడ్డు వేస్తారని ఇలాంటి ప్రమాదాలుచూడలేకపోతున్నామని ఈ ప్రమాదాల వలన కుటుంబాలలో పెద్దదిక్కులు కొడుకులు ఎంతోమందిని పోగొట్టుకుని వీధిన పడిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఈ ప్రస్తుత కాలంలో వాహనాలు ఎక్కువగా ఉండటం వలన ఈ సింగిల్ రోడ్డు రహదారి కూడా వాహనాలతో రద్దీగా పెరగడంతో ప్రయాణం చేయాల్సి వస్తే ఎప్పుడు ఏ జరుగుతుందోనని మూలమలుపులు వస్తే ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని వాహనాలు నడపవలసిన పరిస్థితి ఏర్పడుతుందని దయచేసి ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆళ్లపల్లి కి ఈ సింగిల్ రోడ్డు రహదారికి ముగ్గురు శాసనసభ్యులు ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఇల్లందు శాసనసభ్యులు కోరంకనకయ్య పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉన్నారని ఈ ముగ్గురు శాసనసభ్యులు దయచేసి మా సింగిల్ రోడ్డు రహదారిని డబుల్ మంజూరు చేయాలని డబుల్ రోడ్డు వేయడం వలన ప్రమాదాలు జరగవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని దయచేసి జిల్లాలో ఉన్న ముగ్గురు శాసనసభ్యులు పట్టించుకోవాలని డబుల్ రోడ్డు రహదారి మంజూరు చేయాలని ప్రస్తుతం ముల మలుపులు వద్ద సంబంధిత అధికారులతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేపించాలని దయచేసి ముగ్గురు శాసనసభ్యులను వేడుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు

## నేరాలు-దారుణాలు

### రూ.50 లక్షల విలువైన క్రీడా సామాగ్రి అందజేత



*కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త:*

డీఎంఎఫ్ (టీ) నిధులు రూ.50 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అందించారు. శనివారం ఐడీవోసీ కలెక్టరేట్‌లో క్రీడాకారులకు, కోచ్‌లకు, స్పోర్ట్స్ అసోసియేషన్, పీడీలకు స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందించారు. క్రీడాకారులు



మంచి ప్రతిభ కనపర్చాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, అడిషనల్ కలెక్టర్ విద్యాచందన, వివిధ క్రీడా సంఘాలు, క్రీడాకారులు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, పీడీలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి..

**- ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి..**
**- వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి...**
**- పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి .**



*కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త:*

ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు.

# పేదోడి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**-మండలంలో ఇప్పటికే 986 రేషన్ కార్డులు పంపిణీ**
**-గత పదేళ్ల లో రేషన్ కార్డు కోసం ఎదురుచూపులు**
**-పేదోడికి సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిది**
**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్, జులై 27, ప్రభాతవార్త:
పేదోడి కల కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు శనివారం నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు కోసం ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ ఆర్డీవో ఆఫీస్ చుట్టూ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగిన ఫలితం లేదని నేడు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలోనే అది సాధ్యమైందని ప్రతి అక్క ప్రతి చెల్లి రేషన్ కార్డులు రావడంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ రేషన్ కార్డులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం తీసుకోవచ్చు అలాగే పిల్లల చదువులకి ఫీజు రీయింబర్స్మెంట్ కొరకు ఈ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూడాలనేదే కాంగ్రెస్ ప్రజా పాలన



ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఏ పథకము సరిగా అమలు చేయక పోవడంతో గత ప్రభుత్వంపై విసిగి వేసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోపాటు నియోజకవర్గంలో తనను గెలిపించారని పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా మీ ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తి చేశామని నియోజకవర్గాన్ని అభివృద్ధి కి మారుపేరుగా నిలిపేందుకు శాయశక్తుల ప్రయత్నం చేస్తానని అన్నారు. అలాగే మండలంలో ఇప్పటికే 986 నూతన రేషన్ కార్డులు అందించామని అన్నారు. పేదవాడు పెళ్లి చేస్తే ఆడబిడ్డకు అవసరమైన కల్యాణ లక్ష్మి పథకానికి లక్ష 116 రూపాయలు పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి దఫ దఫాలుగా కళ్యాణ్ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు అందిస్తున్నామని అన్నారు. అనారోగ్యం కలిగిన, ప్రమాదం జరిగిన ,ప్రయివేటు వైద్యశాలలో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి దశలువారీగా చెక్కులు అందిస్తున్నామని అన్నారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందనేది ఇప్పటివరకు ప్రవేశపెట్టిన పథకాలే నిదర్శనమని అన్నారు. ఇటీవల మహిళా సంబరాలు ఇక్కడే జరుపుకున్నామని వడ్డీ లేని రుణాలు అక్కచెల్లెళ్లకు అందించామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మాట తప్పకుండా నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏపిఎం నాగార్జున, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన గోదావరి బ్రిడ్జిపై ముంపు ప్రమాదం

**-అధికారుల స్పందనకై ఎదురుచూపులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, బ్రిడ్జి జీవితకాలం కూడా తగ్గుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యను గుర్తించిన చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ బాసు లు స్వయంగా డ్రైనేజ్‌ను శుభ్రపరిచి, నీటి నిల్వ సమస్యను తాత్కాలికంగా నివారించారు. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, బ్రిడ్జి నిర్వహణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రయాణీకుల భద్రతను, బ్రిడ్జి మన్నికను కాపాడాలని చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ బాసులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం

**-తక్షణమే చెరువు నీటిని బయటకు తోడించాలి**
**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
స్థానిక సమస్యలపై అధికారులు స్పందించకపోతే సిపిఎం పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ బజార్, అంబా సత్రం ఏరియాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అహోబిలం మఠం వెనుక కరకట్టకు ఆనుకొని ఉన్న చెరువు పూర్తిగా నిండిపోయి దాని బ్యాక్ వాటర్ తో చుట్టూ ఉన్న సుమారు 150 కుటుంబాలు ముంపు గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. చెరువు నీరు బయటకు



వెళ్లే డ్రైను పూడిక తీయకపోవడంతో ఈ ప్రమాదం ఏర్పడిందని తక్షణమే డ్రైను పూడిక తీయించాలని చుట్టూ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు పోకుండా ఇండ్లు ముంపు గురయ్యే పరిస్థితిలో ఆనాటి ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్స్ సున్నం రాజయ్య, నాటి సబ్ కలెక్టర్ భవేష్ మిశ్రా ఇతర అధికారులతో మాట్లాడి మణుగూరు సింగరేణి నుండి మోటార్లు తెప్పించి చెరువు నీటిని మొత్తం బయటకు తోడించారని,ఆ ప్రాంతం ముంపు గురికాకుండా కాపాడారని గుర్తు చేశారు. నేడు ఉన్న పరిస్థితిపై స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించటం లేదని సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఒకపక్క వర్షాలు, మరోపక్క గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి చెరువులోని నీటిని బయటకు పంపించే విధంగా పూడికలు తీయించి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, పార్టీ సభ్యులు హైమావతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కొనే విధానంపై డెమో

**-పర్ణశాలలో డెమో నిర్వహించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వివిధ రకాలైన విపత్తులను ప్రజలు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేస్తూ ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది పర్ణశాలలో శనివారం డెమో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశాలతో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో వివేక్‌రామ్ పర్యవేక్షణలో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గోదావరి నదిలో డెమో నిర్వహించారు. అనుకోని విధంగా వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఏ విధంగా తమ ప్రాణాలను రక్షించుకోవాలో డెమో ద్వారా చూపించారు. అనంతరం పర్ణశాలలో ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి, విద్యార్థులకు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చేసిన డెమో ప్రజలను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో సున్నం సమ్మయ్య, ఇరిగేషన్ ఏఈ, గిర్దావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, నర్సింహారావు, ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజీవ్ తరీఫా, హెడ్‌కానిస్టేబుల్ జగదీష్, రాజేష్‌మీనా, 10వ బెటాలియన్ విజయవాడ సిబ్బంది పలువురు కార్యదర్శులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడు కుటుంబానికి రూ.2,52,000 ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీ దాసాంజనేయ ఆలయంలోని ప్రధాన అర్చకులు ఆరుట్ల రాజగోపాల్ చార్యులు మార్చి 2న రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సందర్భంగా దాసాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీనగరం గ్రామస్తులు రూ.2,52,000లను ఆరుట్ల రాజగోపాలచార్యుల కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి కమలా రాజశేఖర్, సిరపు వీర రాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల తాతారావు, పంపన శివరావ్, పంపన సరోజ, గోసుల అనసూయ, దల్లి హరిబాబు, పంపన పవన్, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గృహిణి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని బట్టిగూడెం గ్రామానికి చెందిన కనితి లలిత(30) అనే గృహిణి పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలు తండ్రి రాజులు ఇచ్చిన ఫిర్యాదు లో వివరాల ప్రకారం మృతురాలు లలితకు గత పది సంవత్సరాల క్రితం చర్ల మండలం బోధనెల్లి గ్రామానికి చెందిన గంగరాజుతో వివాహమైంది వారికి ఇద్దరు సంతానం రెండు సంవత్సరాల క్రితం భార్య భర్తల మధ్య తరచూ తగాదాలు రాగా లలిత తన పుట్టింటికి బట్టి గూడెం గ్రామం వచ్చి ఇక్కడే ఉంటుంది కుటుంబ సభ్యులు ఆమెను భర్త వద్దకు వెళ్ళమని మందలించడంతో మనస్థాపానికి గురైన లలిత ఈ నెల 20వ తేదీన పురుగుమందు త్రాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ నుండి ఈనెల 22వ తేదీన మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నో డ్యూ సర్టిఫికేట్ నిబంధన తొలగించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రైతులు ఎదుర్కొంటున్న నో డ్యూ సర్టిఫికేట్ సమస్య తొలగించేలా చర్యలు చేపట్టాలని దుమ్ముగూడెం మండలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... దశాబ్దాల క్రితం రూపొందించబడిన నో డ్యూ సర్టిఫికేట్ల వలన రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పంట రుణాల కోసం బ్యాంకులకు వెళ్ళిన రైతులకు నోటీసు సర్టిఫికేట్లు కావాలంటూ ఒత్తిడి చేయడం దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ పనులు మానేసి తిరగడం వలన ఒత్తిడికి గురవుతున్నారని రైతుల సమయాన్ని దృష్టిలో ఉంచుకుని నో డ్యూ సర్టిఫికేట్ అన్న పాత నిబంధన తొలగించేలా కలెక్టర్ చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నటరాజస్వామి, అప్పలరెడ్డి, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, మట్టా వెంకటేష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక రోగి గర్భం దాల్చిన సంఘటనపై స్టేషన్లో ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆదివాసి కుటుంబానికి చెందిన మానసిక రోగి అయిన ఒక మహిళ గర్భం దాల్చిన సంఘటనపై దుమ్ముగూడెం ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేసింది. మానసిక రోగి అయిన మహిళ గత కొన్ని సంవత్సరాలుగా తండ్రి సంరక్షణలో ఉంటుండగా ఆమె గర్భం దాల్చిన సంఘటన అధికారుల దృష్టికి రాగా స్థానికంగా విచారణ చేశారు. మానసిక రోగి అయిన ఆ మహిళ గర్భం దాల్చడానికి కారులైన వారిపై చర్యలు చేపట్టాలని సిడిపిఓ దుమ్ముగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

# విధుల్లో చేరిన పీవీకే 5 ఏజెంట్‌ను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు



రుద్రంపూర్, జూలై 26 – ప్రభాతవార్త:

పీవీకే 5 గనిలో కొత్తగా విధులలో చేరిన ఏజెంట్ రామ్ బరోస్ మహాతో గారిని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ గారి ఆఫీస్ లో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏజెంట్‌ను కలిసిపూల బొకే, శాల్వాతో ఐ ఎన్ టీ యు సి నాయకులు సత్కరించడం జరిగినది. ఈసందర్భంగా మైన్ కోసం చర్చిస్తూ 72సంవత్సరాల నుండి నడుస్తున్న అతి పురాతనమైన మైన్ లో యువ కార్మికులతోపాటు అనుభవం గల సీనియర్ కార్మికులు సేఫ్టీ తో పాటు ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ నీ పెంచడంలో దోహద పడతారని ఏజెంట్ గార్కి తెలపడం జరిగినది. అదేవిధంగా మానేజ్మెంట్ సైడ్ నుండి అండర్ గ్రౌండ్ లో వున్న పని ప్రదేశాలలో సేఫ్టీ, వెంటిలేషన్, మంచినీటి సౌకర్యాలతో పాటు పనికి అవసరమైన పని ముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా గతంలో పనిచేసిన ఏజెంట్లు గని జీవిత కాలాన్ని పెంచడంలో కృషి చేసారని మీరుకూడా అదేవిధంగా కృషి చేయాలనీ ఏజెంట్ ను కోరడం జరిగినది. ఐఎన్‌టీయుసి యూనియన్ నుండి అన్నివిషయాలలో సహాయసహకారాలు అందిస్తామని ఏజెంట్‌కు తెలడం జరిగినది. కార్యక్రమం లో పాల్గొన్నవారు పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్స్ సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య,వర్కమెన్ ఇన్స్పెక్టర్ జి నవీన్,సేఫ్టీ కమిటీ మెంబెర్ సాయిప్రసాద్ ఓ ఎం, మైన్స్ కమిటీ మెంబెర్ ఘన్ శ్యామ్,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వల్లాల సాంబమూర్తి, ఐ ఎన్ టీ యు సి నాయకులు షబ్బీర్, రంగినేని వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, రఘు, వీరాస్వామి, సోమయ్య, రమేష్, పవన్, రహీం, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ పాల్గొన్నారు.

# టీం సంభవ ఫౌండేషన్ ఔదర్యం....

## - 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు నోటు బుక్స్, బ్యాగులు స్టేషనరి పంపిణీ




లక్ష్మీదేవిపల్లి, జూలై 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిప్పకుంటా, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా, ప్రాథమిక పాఠశాలల్లోని 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయల విలువైన బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటిస్ ఐటి సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేయూతతో గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీ లో 2 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో వాలంటీర్ రూప్లా నాయక్ ఇక్కడి విద్యార్థులకు బ్యాగ్ లను అందించేలా చూడాలని కోరగా టీం సంభవ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు బ్యాగ్స్, నోట్స్, స్టేషనరి అందించడంతో పాటుగా గంగమ్మ కాలనీ మధ్య గుంపు వారికి బట్టలు కూడా పంపిణీ చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ప్రజలకు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టీం సంభవ ఫౌండేషన్ సత్యప్రసాద్, పృథ్వి, పురుషోత్తం, దేవి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# త్రివేణిలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, జూలై 26 – ప్రభాతవార్త:

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో గత 25 సంవత్సరాలుగా భారతసైన్యం పాకిస్టాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ప్రతీ సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు సైనిక వస్త్రధారణలో తమ విన్యాసాలు ప్రదర్శించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... సైనికుల ధైర్య సాహసాలు స్ఫూర్తిగా తీసుకొని మాతృభూమి రుణం తీర్చుకునేందుకు ప్రతీ ఒక్కరం సన్నద్ధులం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్.. ఇంటర్ విద్య ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## - సార్వత్రిక విద్యా విధానంలో విద్యను అభ్యసించండి

## - ఉండేటి ఆనంద్ కుమార్

## - విద్యాప్రవేశాల కరపత్రాలు గోడ పత్రికలు ఆవిష్కరించిన ఉపాధ్యాయులు



అన్నపురెడ్డిపల్లి, జూలై 26(ప్రభాతవార్త):

సార్వత్రిక విద్యా విధానంలో విద్యాభ్యాస ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి,ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఆనంద్ కుమార్ అన్నారు. 14 సంవత్సరములు నిండిన ఎవరైనా ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి. 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్ ప్రవేశం పొందవొచ్చని తెలిపారు.గతం లో 10 లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా సబ్జెక్ట్సు బదలాయించుకునే వెసులుబాటు ఉందన్నారు. సార్వత్రిక విద్య ప్రవేశ గోడ పత్రికలు,కరపత్రాలు,సమగ్ర సమాచార సంపుటికలను శనివారం ఆవిష్కరించారు. మరిన్ని వివరాలకు ఉపాధ్యాయుడు జి మహదేవన్ ను మొబైల్ నెంబర్ 8498884725 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు, బాలు, సుశీల, పద్మ, మోతీలాల్, జయరాం, మీరాసాహెబ్, శ్రీనివాస్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ గంగాధర్, సిసిఓ రమణ, సిఆర్పిలు శిరీష, నాగమణి పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, జూలై 26 – ప్రభాతవార్త:

డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్‌కు డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# స్మశాన వాటికల కోసం కృషి చేస్తున్నాం

## - రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి

కొత్తగూడెం టౌన్, జూలై 26 – ప్రభాతవార్త:



ఓల్డ్ డిపో నయీమ్ ఖురేషి మైనార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం మూర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్/ స్మశాన వాటిక కు సిసి రోడ్లకు సంబంధించి రూ. 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు అయ్యాయాన్ని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి తెలిపారు. అయితే ఈ యొక్క స్మశాన వాటిక గత 50 60 సంవత్సరాల నుంచి వాడకంలో ఉందని పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కనునానికి భూమి సరిపోవట్లేదని ఈ విషయమై గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని గారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని దాంతోపాటు చుంచుపల్లి మండలంలో ఉన్న సుమారు ఎకరం 10 గుంటల భూమిని అతి త్వరలో ముస్లిం సోదరులకు ఇప్పించడానికి సానుకూలంగా స్పందించారని గత నెల నుండి మండల సర్వేయర్లు తమ ట్రైనింగ్ లో ఉన్న కారణంగా కొంత ఆలస్యం జరిగిందని త్వరలో పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని వారికి తొలగించి ముస్లింల స్మశాన వాటిక కొరకు ఉర్దూ ఘర్ కమిటీ కృషి చేస్తుందని ఒక ప్రకటనల్లో నయీం ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాదిరి, బాబు జానీ ఖాన్, ఉర్దూగర్ సెక్రెటరీ మొహమ్మద్ షరీఫ్, జావీద్ సాటే, జుబేర్ సాబ్,ఖమర్ భాయ్, ఎండి హమీద్, యకూబ్, ఉర్దూ ఘర్ మేనేజర్ బాబర్, జమాల్,షైక్ షమ్మీద్దీన్,షైక్ హుస్సేన్, ఎండీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.


# దేవస్థానం భూములపై క్రయవిక్రయాలు నిషిద్ధం..

## - దేవాదాయ ధర్మాదాయ శాఖ హెచ్చరిక

## - అసత్య ప్రచారాలకు, ప్రలోభాలకు గురికావొద్దు

## నిబంధనలు అతిక్రమిస్తే దేవాదాయ చట్టం ప్రకారం చర్యలు

అన్నపురెడ్డిపల్లి,జూలై 26(ప్రభాతవార్త):



శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన దేవుడు మాన్యం భూములపై క్రయవిక్రయాలు జరిపితే సంబంధితులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు శనివారం తెలియజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం అన్నదైవం రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 39 లో ఎకరాలు 226430 కుంటలు, సర్వేనెంబర్ 40 లో ఎకరాలు 20000 కుంటలు భూమి ఉందని దేవాదయ శాఖ సిబ్బంది వివరించారు. 198081 సంవత్సరంలో గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు గ్రామ పెద్దలు కాక్కూరి రుక్మాధరావు. సర్వే నెంబర్ 40 లో ఎకరాలు 20000 కుంటలు భూమిని ఇచ్చారని.దేవస్థానం భూములను గ్రామంలోని చిన్న సన్నకారు రైతులు కౌలుకి సాగు చేసుకుంటున్నారని తెలియజేశారు. కాక్కూరి వంశస్థులు దేవస్థానం భూములను తమవని నమ్మపలుకుతూ విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తమ దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. దేవుడు మన్యం భూములపై క్రయవిక్రయాలు జరిపితే సంబంధికులపై దేవదాయ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని.దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది హెచ్చరించారు.

## కేటీపీఎస్ ఫోర్ మెన్ రామనీలా ప్రసాద్ మృతి పట్ల సంతాపం

పాల్వంచ టౌన్, జూలై 26 – ప్రభాతవార్త:

పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో గ్రేడ్ వన్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న ముళ్ళపూడి రామ్ నీళ్ల ప్రసాద్ మరణించారు, కేటీపీఎస్ కాలనీలోని ఆయన నివాస క్వార్టర్లో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి,సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల పాపారావు,దోర్నాల వెంకటేశ్వరరావు, దోర్నాల మోహన్రావు,కొత్వాల సత్యనారాయణ,కొత్వాల ఉమామహేశ్వరరావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం



రామకృష్ణ,కార్మిక నాయకులు కేశ బోయిన కోటేశ్వరరావు,జాలే కరుణాకర్ రెడ్డి, మల్లికార్జున్,సందు ప్రభాకర్, కార్మిక సంఘం నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు. తండ్రి శవానికి తలకొరివి పెట్టిన కుమార్తెరామ్ లీలాప్రసాద్ కి కుమారులు లేరు, ఇద్దరు కుమార్తెలే, పెద్ద కుమార్తె సుస్మిత తన తండ్రి చితికి నిప్పంటించి తలకొరివి పెట్టింది.

## నిండు కుండల కిన్నెరసాని జలాశయం...

- శనివారం రాత్రి రెండు గేట్లు ఎత్తివేత 12 వేల క్యూసెక్కులు విడుదల

పాల్వంచ టౌన్, జూలై 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో గల కిన్నెరసాని జలాశయం గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నిండు కుండలా మారింది. కిన్నెరసాని డ్యాం పూర్తి స్థాయి 407 అడుగులకు చేరనట్లయితే 8.2 టీఎంసీలు నిలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టులోకి గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వరద ఉధృతి అధికంగా ఉండటంతో శనివారం రాత్రి రెండు గేట్లు ఎత్తి సుమారు



12వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలినప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ములకలపల్లి, జూలై 26 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పీసీ) మండల అధ్యక్షుడు ఎం. కిషోర్, ప్రధాన కార్యదర్శి ఎల్. అశోక్ డిమాండ్ చేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గనియ కు టీఎస్యూటీఎఫ్, ఏపీటీఎఫ్ల తరఫున వారు వినతిపత్రం అందజేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధ్యాయ రంగంలో ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. పీఆర్సీ నివేదిక తెప్పించి 2023 జూలై 1 నుంచి అమలుచేయాలని, సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, జీవో 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలని, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని,



జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40శాతం వాటా పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, గురుకుల పాఠశాలల టైంటేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పులు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకాలంలో జీతం వెంటనే చెల్లించాలని, పీఎన్జెఎం పోస్టులు మంజూరు చేయాలనే తదితర డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బచ్చి రాములు, కమిటీ సభ్యులు గోవింద్, కిరణ్కుమార్, సుందర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న బోధనను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే
- విద్యార్థుల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే
- విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను వృధా చేయకూడదు

చండ్రుగొండ ప్రభాతవార్త :



చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు. శనివారం కొత్తగూడెంలో నిర్వహించబోయే దిశ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తూ మార్గమధ్యలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనను విద్యార్థులతో కూర్చుని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్మాణం ఉన్న టాయిలెట్లు, మరుగుదొడ్లను, పరిశీలించారు. పనులను త్వరితగతిన వేగంతో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి పలు



ప్రశ్నలను స్పందించి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు నిరుపేద కుటుంబాలేనని. వారు తిని తినక కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని. వారి ఆశయాలను వమ్ము చేయకుండా పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నారని. వారి బోధనలను శ్రద్ధగా విని మంచి ప్రయోజకులుగా మారేందుకు కృషి చేయాలన్నారు. కేవలం విద్యార్థులకు విద్యే కాకుండా వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి డ్రాయింగ్, క్రీడలు, వంటి వాటిలో కూడా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మూడు అంశాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా విద్య, వైద్యం, అభివృద్ధి పైన అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని. ఇంకా కొన్ని పాఠశాలలో అక్కడక్కడ చిన్నపాటి పనులు మిగిలిపోయాయని అవి కూడా త్వరలోనే పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాల్లో ముందు ఉంచుతామన్నారు. కావున విద్యార్థులు విద్యలో మంచిగా రాణించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రాజేశ్వరి, పిడి సృజన, ఉపాధ్యాయులు మధు, సత్యవతి, అనిత బేబీ, బేబీ రాణి, విజయ కుమారి, నాగేశ్వరరావు, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు శంకర్, కిరణ్ రెడ్డి, ఇమ్రాన్, అన్వర్, పుల్లయ్య, లచ్చు, తదితరులు పాల్గొన్నారు.




## కోలా అంజన్ రావు కుటుంబానికి చేయూత అందజేత

- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం

పాల్వంచ టౌన్, జూలై 26 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ తండా నివాసి మున్నూరు కాపు కులస్తుడు కోల అంజన్ రావు కుమారుడు కోలా సాయి చరణ్ (18 సంవత్సరాలు) అనారోగ్యంతో నిన్న మృతి చెందగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదనే విషయాన్ని సంఘ సభ్యులు తోట రామకృష్ణ తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కాంపెల్లి కనకేష్ పటేల్ తమ మున్నూరు కాపు సంఘం యొక్క వాట్సాప్ గ్రూప్ లో ఇట్టి విషయాన్ని తెలియపరచగా గ్రూపు సభ్యులు 64 మంది స్పందించి తమ వంతుగా 72,816 రూపాయలు విరాళాలు అందించారు. ఇట్టి డబ్బులను ఈరోజు సంఘ సభ్యులు అంజన్ రావు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఆ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇప్పుడు అంజన్ రావు కుటుంబానికి సహాయం చేసినట్లుగానే గతంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దులు కుటుంబానికి 46203/ రూపాయలు మరియు సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దనీటి అనసూర్య కుటుంబానికి 69000/ రూపాయలు తమ సంఘ సభ్యుల ద్వారా విరాళాలు సేకరించి అందించడం జరిగిందని, మున్నూరు కాపు కులస్తులకు ఏమైనా సహాయం అవసరమైతే తెలియపరచగానే సంఘంలోని సభ్యులు స్పందించిన తీరు అద్భుతం అని, విరాళాలు అందించిన మున్నూరు కాపు సోదర, సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, మద్దుల వీర మోహన్ రావు, తోట రామకృష్ణ, బాలినేని సత్యనారాయణ, పూజల ప్రసాద్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీకి స్వాగతం పలికిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దిశ సమావేశానికి పాల్వంచ వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం కలెక్టర్ కార్యాలయం వద్ద కొత్వాల తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్ కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పాబోలు నాగేశ్వరరావు,మాలోత్ కోటి నాయక్, భూక్య గిరి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, కాపర్తి వెంకటాచారి, వాసమల్ల సుందర్రావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీలో పలువురికి స్థానం

- మధిరకు దక్కిన అరుదైన గౌరవం...

- జర్నలిస్టుల ఐక్యతకై నూతన కమిటీ అడుగులు



**చింతకాని ప్రభాతవార్త జులై 26:**

జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీ కార్యవర్గంలో మధిర నియోజకవర్గానికి సముచిత స్థానం దక్కింది. మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర బోనకల్ చింతకాని ఎర్రుపాలెం మండలాలకు చెందిన సీనియర్ జర్నలిస్టులుగా ఉన్న గార్లపాటి రమేష్, రాంబాబు, పారా శ్రీనివాసరావు, అరుణ్ కుమార్‌లకు కొత్తగా కమిటీలో స్థానం కల్పించారు. సుదీర్ఘకాలంగా యూనియన్‌లో కీలక భూమిక పోషిస్తూ వస్తున్న సీనియర్ జర్నలిస్టు శ్రీరామోజు యోగేష్ జిల్లా కమిటీలో స్థానం కల్పిస్తూనే మదిర డివిజన్ బాధ్యతలను అప్పగించే దిశగా జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. మధిరకు చెందిన సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి జిల్లా కార్యవర్గంలో సహాయ కార్యదర్శిగా అవకాశం కల్పించారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గంలో యూనియన్ బలోపేతం విస్తరణ డివిజన్ మండల స్థాయి కమిటీల ఏర్పాటు తోపాటు భవిష్యత్తు ప్రణాళికలకు అనుగుణంగా జర్నలిస్టు సమస్యల సాధనపై సమన్వయంతో ఉద్యమ పోరాటాలకు సిద్ధమయ్యే దిశగా మధిర డివిజన్‌పై జిల్లా నాయకత్వం దృష్టిసారించింది. ఇప్పటివరకు జిల్లాలో మధిర నియోజకవర్గం ఓ ప్రత్యేకతను కలిగి ఉండగా కొంతకాలంగా అనైక్యత కారణంగా వెలుగు చూస్తున్న సమస్యలను పురస్కరించుకొని జర్నలిస్టులంతా ఒకే కుటుంబంగా ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేసే దిశగా జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావులు జిల్లా కార్యవర్గం పనిచేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ దిశా నిర్దేశం చేశారు. జర్నలిస్టు విలువలకు యాజమాన్య విధానాలకు అనుగుణంగా సమాజంలో నెలకొన్న సమస్యలపై ప్రజా సమస్యలపై ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల నిర్వహణ లపై పారదర్శకమైన కలం పోరాటానికి ప్రస్తుత నూతన కమిటీ స్ఫూర్తిగా నిలవాలని, చిల్లర వ్యవహారాలతో నిబద్ధతలేని వ్యక్తులు ఊరు పేరులేని పేర్లతో జర్నలిస్టుగా చలామణి అవుతూ జర్నలిజం వృత్తికి మచ్చగా మారిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధానకార్యదర్శి కే రామనారాయణ సూచించారు. త్వరలోనే మధిర డివిజన్ కేంద్రంగా యూనియన్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా నూతనకమిటీ బాధ్యులు స్పష్టం చేశారు. నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టించడంతోపాటు పలువురు సీనియర్ జర్నలిస్టులకు జిల్లా కమిటీ లో బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల లో హర్షతి రేఖాలు వ్యక్తం అయ్యాయి.

# ఈనెల 31న ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం



**మధిర జూలై 26 ప్రభాతవార్త :**

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు కళాశాలలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు గాను ఈ నెల 31న ఖమ్మంలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ కృష్ణ సాగరపు రాజేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆయన ఈ వివరాలను వెల్లడించారు ఈ స్పాట్ అడ్మిషన్ కార్యక్రమానికి జిల్లా పరిధిలో ఉన్న ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థుల ఖాళీల భర్తీలను చేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన విద్యార్థులు వారి వారి ధ్రువీకరణ పత్రాలతో ఈ స్పాట్ అడ్మిషన్ కార్యక్రమానికి హాజరై దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పేద అణగారిన వర్గాల విద్యార్థులకు గురుకులంలో చదువుకునే అవకాశం మరో మారు ప్రభుత్వం కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులను తల్లిదండ్రులను కోరారు.మరిన్ని వివరాలకు సోషల్ వెల్ఫేర్ జోనల్ ఆఫీసర్ స్వరూప రాణిని సంప్రదించాలని తెలిపారు.

# ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేయాలి



**మధిర జూలై 26 ప్రభాతవార్త :**

తోర్లపాడు గ్రామం లో అక్రమనకు గురైన ఎస్సీ కాలనీ భూమిని సర్వే చేసి బోర్డర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. తొర్లపాడు ఎస్సీ కాలనీకి సంబంధించిన భూమి సర్వేనెంబర్ 17వ నెంబర్ ప్రభుత్వ పట్టా భూమి అక్రమనకు గురైందని అక్రమణదారులు ఆక్రమించిన భూమిలో వ్యవసాయం చేస్తున్నారనీ .ఇట్టి ఎస్సీ కాలనీ భూమి సర్వే చేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేయాలని ఇట్టి భూమీలో కమ్యూనిటీ హాల్,లైబ్రరీ ఇతర అవసరాల ఏర్పాటుకు కేటాయించాలని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్, అమరయ్య,లాలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ



**మధిర జూలై 26 ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను మేరకు కొనసాగుతు న్నవంద రోజులు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వనమహోత్సవంను పురస్కరించుకొని శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటి,మొక్కల పంపిణీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17 18 వార్డులలో ఈ రోజు మధిర మున్సిపల్ కార్యాలయం నందు మధిర కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మున్సిపల్ అధికారులు మెప్మా ఆర్పీ లు, స్వయం సహాయక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి కుంకుమ పూజ బోనాల పండుగ మహోత్సవాలు



**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిదిలో గోవిందపురం (ఎల్) గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ, శ్రావణ మాసంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఇది శక్తి దేవత అయిన ఎల్లమ్మ తల్లికి అంకితం చేయబడింది. ఈ పండుగ సందర్భంగా, గ్రామంలో మహిళలు బోనాలు కుండలలో నైవేద్యాలు సమర్పించి, అమ్మవారిని పూజిస్తారు. నృత్యాలు, సాంస్క ృతిక కార్యక్రమాలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ. శ్రావణ మాసం మొదటి ఆదివారం బోనాలు తేదీ 27/07/2025 న ఉదయం 9 గంటలకు,1/08/ 2025 నఉదయం 9 గంటలకు ఘనంగా అభిషేకం సామూహిక కుంకుమ పూజ నిర్వహించబడుతుంది గోవిందాపురం(లి), లక్ష్మీపురం, గార్లపాడు, రామాపురం, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.




# ముట్టుకుంట్ల గ్రామంలో పత్తి చేనును పరిశీలించిన ఏడిఏ

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో పత్తి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ్ చంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర పరిశీలనలో భాగంగా రైతులకు పలు సూచనలు మరియు సలహాలు తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పత్తి పంటలో వడలు తెగులు అనేది సాధారణంగా అక్కడక్కడ కనిపిస్తుంది. వడలు తెగులు నివారణకు కొన్ని యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సమర్థవంతంగా అరికట్టవచ్చు. ముందుగా తెగులు సోకిన పత్తి మొక్కలను పీకి పత్తి పంటకు దూరంగా వేయాలి, అదేవిధంగా కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రాములు, లీటర్ నీటికి కలిపి ఆ మిశ్రమాన్ని మొక్క మొదలు భాగం తడిచే విధంగా వేసుకోవాలి. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పత్తి పంట దెబ్బతినే అవకాశం ఉంది. కావున రైతులందరూ తమ పొలంలోని నీరు బయటకు వెళ్ళిపోయేలా చిన్న చిన్న కాలువలు చేసుకోవాలి. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా రైతులందరూ నానో(ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బోనకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**బోనకల్, ప్రభాతవార్త :**




స్థానిక పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా శనివారం సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5బ అమలు, బీళిలీళీ, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్,పిటిషన్ విచారణలకు సంబంధించి ఎస్సై పి వెంకన్న ను సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని స్థానిక ఎస్సైని ఆదేశించారు.

# యూరియా అక్రమ రవాణా అరికట్టాలి..




- అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలి..
- భారీ వర్షాలు, వరదలు పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..
- అత్యవసరమైతే తప్ప వైద్య శాఖ సిబ్బంది సెలవులు రద్దు..
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి...
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్.



**కొత్తగూడెం, జూలై 26 – ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్ శనివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు మరియు రేషన్ కార్డులు మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మోహన్ మాట్లాడుతూ... జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు వరదల పట్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్ల అందుబాటులో విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో యూరియా కు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు గత సంవత్సరం కంటే అదనంగా కొనుగోలు చేశారని, దానికి కారణం యూరియా దొరకదు అనే భయంతో పాటుగా యూరియా నిల్వలపై ఉన్న తప్పుడు సమాచారం ద్వారానే అని ఆయన అన్నారు. జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ మరియు రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు. రైస్ మిల్లులు, యాడ్ బ్లూ, సోలార్ కనెక్షన్, లిక్కర్, పాడి తదితర పరిశ్రమలలో యూరియాను చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేటలో ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలు ఈ యూరియాను వినియోగిస్తున్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. వాటిపై తగిన పరిశీలన జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి మారుమూల గిరిజన ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైనన్ని మందుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసరమే సమయాల్లో తప్ప సాధారణ సెలవులు రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మందుల కొరత, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఏ ఒక్క ప్రాణహాని జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు. గోదావరిలో ప్రస్తుతం 33 అడుగులు ఉందన్నారు. గోదావరి వరదలు ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకటి భద్రాచలం రెండవది పాల్వంచలో అందుబాటులో ఉంచినట్టు ఆయన వివరించారు. కొత్తగూడెం చాతకొండ ఎస్ డి ఆర్ ఎఫ్ లో 100 మంది కానిస్టేబుల్ కు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై శిక్షణ పొందినట్లు తెలిపారు. వారు వివిధ ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించారన్నారు. ఆపద మిత్ర వాలంటీర్ల కోసం అగ్నిమాపక శాఖ సమన్వయంతో భద్రాచలం మరియు పాల్వంచలో మీటింగ్ నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో అవసరానికి అనుగుణంగా ఏడు బోట్లు, మైకులు, రోప్ మరియు టార్చ్ లైట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భద్రాచలం కరకట్ట పైన సైరన్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో మూడు వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఖమ్మం నుంచి యూరియా రావాల్సి ఉన్నదని వర్షం వలన ఆలస్యమైందని ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులకు అందరికీ తెలియజేశామని వారి యొక్క ఫోన్ నెంబర్లు తీసుకుని యూరియా రాగానే అందిస్తామని తెలియజేశామని వివరించారు. జిల్లాలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని అశ్వరావుపేటలో గుర్తించినటువంటి ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణాను అడ్డుకుంటామని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు చర్యల లో భాగంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇటీవల ఇన్సులిన్ కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం అవి కూడా అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. వైద్య శాఖ సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అత్యవసర సమయంలో తప్ప సాధారణ సెలవులు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైనటువంటి రాపిడ్ టెస్ట్ కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

జిల్లావ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల మంజూరు పూర్తి అయినప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు రాష్ట్రస్థాయిలో పెండింగ్లో ఉన్నాయని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా వ్యాప్తంగా 13,844 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7747 ఇండ్లు గ్రౌండ్ పూర్తి పూర్తి చేసుకున్నామని, మిగిలిన వాటిని కూడా గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు జమ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లు నీటి నిల్వలు అనుకూలంగా ఉన్నాయని, ఈసారి సీజన్లో రెండున్నర లక్ష ఎకరాలకు సాగునీరు విడుదల చేయడానికి అవకాశం ఉందన్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో అవసరమైన ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 70.65 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటికే 35 లక్షల మొక్కలను నాటినట్లు తెలియజేశారు. ఈత చెట్లు 1.35 లక్షలు, తాటి చెట్లు26 వేలు కాగా ఇప్పటికే 41 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఆగస్టు 15 నాటికి వనమహోత్సవ లక్షణాలను పూర్తి చేస్తామని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 2192 పాఠశాలలో గుడ్ల సరఫరా కోసం ఈనెల 28న పేపర్ నోటిఫికేషన్ ఇస్తామని ఆగస్టు 6న టెండర్లను ఓపెన్ చేస్తామని టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రవికుమార్, ఈ ఈ అర్జున్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ...

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .





**కొత్తగూడెం, జూలై 26 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిలకడగా గోదావరి ప్రవాహం

- నేడు తగ్గుముఖం పట్టే అవకాశం
- రంగంలోకి దిగిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- విస్తృతంగా పరివాహక ప్రాంత ప్రజలకు జాగ్రత్త చర్యలపై అవగాహన






**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం వేగంగా పెరుగుతూ వచ్చి శనివారం నిలకడగా ఉంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఈ యేడు ఇదే మొదటి సారిగా శుక్రవారం గరిష్ట స్థాయి ఎత్తులో ప్రవహించింది. శుక్రవారం సాయంత్రం 25.60 అడుగులకు చేరుకుని 3,04,405 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి విడుదల కాగా శుక్రవారం ఉదయం 6 గంటలకు 31.30 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా ఉదయం 9 గంటలకు 33.60 అడుగులకు చేరుకోగా 12 గంటల సమయానికి 34.60 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలకు 34.90 అడుగులకు చేరుకోగా, సాయంత్రం 4 గంటలకు 35.30 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు 35.40 అడుగులకు చేరుకుని 6,00,336 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది. కాగా ఇదే స్థాయిలో వరద నీరు రాత్రి 9 గంటలకు కూడా నిలకడగా ప్రవహించింది. నేడు మధ్యాహ్నం వరకు ఇదే స్థాయిలో ప్రవహించి స్వల్పంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వస్తున్నారు. గోదావరి నది అనూహ్యంగా పెరగడం మూలంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దాగాయి. ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజీవ్ తరీఫా, హెడ్‌కానిస్టేబుల్ జగదీష్, రాజేష్‌మీనా, 10వ బెటాలియన్ విజయవాడ సిబ్బంది ఆధ్వర్యంలో నది పరివాహక ప్రాంత ప్రజలకు విస్తృతంగా జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. పలు చోట్ల మాక్‌డ్రిల్ నిర్వహించి సూచనలు చేశారు. అదేవిధంగా అధికార యంత్రాంగం విస్తృత స్థాయిలో ముంపు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఏ సమయంలో ఏ ఉపద్రవం ముంచికొచ్చినా సన్నద్ధం అయ్యేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

# నిర్ణీత గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో చేయాలి**

**నూతన క్రీడా కోర్టులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**

**అభివృద్ధి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





ఖమ్మం, జూలై 26, ప్రభాత వార్త:

ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్టు, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..నగర ప్రజలే కాక, జిల్లాప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు నెల నెలా ... వెన్నెల

**కిడ్నాప్ నాటిక ప్రదర్శన**

ఖమ్మం కల్చరల్ జూలై 26 ప్రభాతవార్త:

ఈనెల 27వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం లో 96 వ నెల "నెల నెలా... వెన్నెల" కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీ మ్నారాయణ లు ఒక ప్రకటనలో తెలపారు. ఈ నెల కార్యక్రమాలలో భాగంగా ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) ఖమ్మం పిన్ని రెడ్డి శ్రీనివాసరెడ్డి , ఆత్మీయ అతిథులు ప్రముఖ వ్యాపారవేత్త కాళ్ల పాపారావు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ డి పీ సి రావు తదితరులు హాజరవుతారని మరియు స్థానిక కళాకారుల చేత కూడా కళారూపాలు ఉంటాయని అన్నారు కావున ప్రేక్షకులు కళాభిమానులు కళాకారులు కళా పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఒక ప్రకటనలో కోరారు.

## ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్ లో యస్.బీ. ఐ.టి కి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

ఖమ్మం విద్యా విభాగం జూలై 26, ప్రభాత వార్త:



సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనితో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాధమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉదేశ్యం అని తెలిపారు.ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు, హ్యాకాథన్ లు, సర్టిఫికేషన్స్ మరియు ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు.తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఎం స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, టాస్క్ మరియు ఐ. సీ .టీ. అకాడమీ వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని , దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారుఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ సంధర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు సుప్రియా మీనన్, కె. స్ఫూర్తి, అమిత్ బిందాజ్ , చరణ్ సింగ్, పద్మావతి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్**





ఖమ్మం జూలై26, ప్రభాత వార్త:

పి.హెచ్.సి.లలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్ సిబ్బందికి జిల్లాలో వర్షాకాలం, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారించాల్సిన చర్యలపట్ల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనేక సలహాలు, సూచనలు, కీటక జనిత వ్యాధుల పట్ల నివారణ చర్యలను వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలను అప్రమత్తం చేయాలనీ, మురికినీటి కాలువలు, గుంటలు, మోరీలతో పాటు మంచినీటి ఆవాసాలలో కూడా దోమలు పెరిగి వ్యాధుల్ని కలగజేస్తాయని, ముఖ్యంగా డెంగీ వ్యాధిని కల్గించే ఆడ ఏడిస్ ఈజిప్టి సాధారణంగా కృత్రిమ కంటైనర్ల లోపలి గోడలపై గుడ్లు పెడుతుంది. కంటైనర్లు నీటితో నిండినప్పుడు, దోమల లార్వా గుడ్ల నుండి పొదుగుతుందని, నాలుగు లార్వా దశలను దాటిన తర్వాత, లార్వా ప్యూపాలుగా రూపాంతరం చెందుతుందని అన్నారు.అవి కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరం లేదా డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్షన్ వస్తుందన్నారు. డెంగ్యూ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ డెంగీ వ్యాధిని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. వెంకట రమణ, డా. చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి**




కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## గోదావరిఖనికి ఎక్స్‌ప్రెస్ బస్సులను పునరుద్ధరించాలి

**- మణుగూరు డిపోమేనేజర్‌కు ఐద్వా మహిళల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః



మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి గోదావరిఖని వరకు ఎక్స్‌ప్రెస్ బస్సులను నడిపించాలని కోరుతూ మణుగూరు మండల ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం శ్యాంసుందర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచితబస్సు సౌకర్యాన్ని పక్కదారి పట్టించేందుకు ఆర్టీసీ డిపోమేనేజర్ ప్రయత్నిస్తున్నారని, అందుకోసమే 2ఎక్స్‌ప్రెస్ బస్సులను రద్ధుచేసి సూపర్‌లగ్జరీ బస్సులను నడిపిస్తున్నారని అన్నారు. తప్పనిసరిగా ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపాలని లేనిపక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో డిపో ఎదుట పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట పద్మ, పిట్టల నాగమణి, గౌరి, సారిక, నెల్లూరు నాగేశ్వరరావు, రాజు, మల్లేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః




కర్నాటక ధర్మస్థలిలో మహిళల అత్యాచారాలు, హత్యలపై వెంటనే న్యాయ విచారణజరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళాసంఘం(పీవోడబ్ల్యూ) ఆధ్వర్యంలో శనివారం మణుగూరులో నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జాతీయ నాయకులు ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్షులు అనసూర్య, ప్రధాన కార్యదర్శి మంగ, గీత, హరిత, ఇఫ్టూ నాయకులు అనురాధ, అరుణ, ఆదిలక్ష్మి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వాగుమల్లారంలో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వాగుమల్లారం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ నిషాంత్‌రావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తొలుత గ్రామస్తుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది వీరస్వామి, జానకి, రాంప్రసాద్, కృష్ణ, అనసూయ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్ఐ పదోన్నతి

**- అభినందించిన సిఐ వెంకటేశ్వరరావు ఎస్ఐ సురేష్**

పినపాక, ప్రభాతవార్త, జూలై 26:





ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్కే మల్సూర్ కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్బంగా శనివారం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఎస్సై సురేష్, సిబ్బంది అయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ లో సమర్ధవంతంగా అందరికి సేవలు అందించినందుకు గాను మలుసూర్ కు పదోన్నతి లభించడం పట్ల పలువురు ప్రముఖులు అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

# సాగుకు.. సై

**- జోరుగా... హుషారుగా**

**- సాగుకు భరోసా ఇచ్చిన వర్షాలు**

అశ్వాపురం(ప్రభాతవార్త) :






కాకతీయుల కాలం లో నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. గత వారం రోజుల క్రితం వరకు వర్షాకాలం వచ్చినటువంటి అరకొరా వర్షాలతో ఖరీఫ్ సాగు కష్టమే అనుకుంటున్న తరుణంలో నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆయకట్టు రైతులకు ఊపిరినిచ్చాయి. ఈ వర్షాలకు తుమ్మల చెరువు లోకి 14.4 అడుగుల మేర నీరు చేరటంతో ఖరీఫ్ సాగుకు సాగునీటి కొరత లేకుండా పోయింది. ఈ వర్షాలు ఖరీఫ్ సాగుకు భరోసానిచ్చాయి. దీంతో వ్యవసాయ పనులు ముమ్మరమైనాయి. ఈ తుమ్మల చెరువు ఆయకట్టు పరిధిలోని కుందారం, పూరవాయ, చదలవాడ కాలువల కింద సుమారు 6 వేల ఎకరాల వరి సాగవుతుంది. రైతులు నార్లు పోసి కూడా నెల దాటటంతో వరి నాట్లు కూడా జోరందుకోనున్నాయి. పుడమితల్లి వరి నాట్లతో పచ్చదనం తో పులకరించిపోతుంది. ట్రాక్టర్ లకు, వ్యవసాయ కూలీలకు కూడా చేతినిండా పని దొరకటంతో ఉదయం 5 గంటల నుండే పనులకు సమాయత్తమై వెళ్తున్నారు. స్థానికంగా ఉండే వ్యవసాయ కూలీలు కాక ఆంధ్రా ప్రాంతం నుండి, బెంగాల్ నుండి వచ్చి ఉపాధి పొందుతున్నారు. వరుణుడి దయతో ఖరీఫ్ సాగు గట్టెక్కినట్లే అని రైతులు ఆనందంతో వ్యవసాయ పనులలో నిమగ్నమైనారు. ఎంతైనా పల్లెటూర్ల వాతావరణానికి ప్రతిబింబం రైతు జీవితం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.

## బాల కార్మికుని పనిలో పెట్టుకున్నందుకు యజమానిపై కేసు నమోదు

కల్లూరు, జులై 26, ప్రభాతవార్తబి

కల్లూరు లోని ప్రధాన సెంటర్లో ఎస్ఎల్ వి బెంగుళూరు అయ్యంగార్ బేకరీలో బాల కార్మికుడు పనిచేస్తుండగా అట్టి యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు.




## పంట నష్టపరిహారం రూ.3లక్షల 42వేలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 వద్ద కట్టతెగడంతో వరదప్రవాహానికి పంట నష్టపోయిన తాటి బానుచందర్ అనే రైతుకు నష్టపరిహారంగా రూ. 3లక్షల 42వేల 720ల విలువగల చెక్కును ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ నంబూరి శ్రీనివాస్ తన భార్య జ్ఞాపకార్థం శనివారం అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలోని ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమానికి 2క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర వస్తువులు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ మెహరాజ్, నాసర్‌పాషా, మన్యం వెంకటేశ్వర్లు, పొన్నం సుబ్బారావు, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సాయిల సురేష్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బీసీ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులుగా సాయిల సురేష్‌ను ఎన్నుకున్నారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలులో శనివారం ఏరియా బీసీ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సాయిల సురేష్‌తో పాటు మరో 15మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్రకమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు డి. చంద్రమౌళి, సీఎంవోఏఐ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, పూసా వసంతకుమార్, కోలా శ్రీనివాస్, ఏరియా లైజన్ ఆఫీసర్ పి. వీరభద్రరావు, ఎస్కే. అబ్దుల్‌రవూఫ్, కోడి కృష్ణమూర్తి, ఎండీ షాబుద్దీన్, ఎండీ అమీనుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ దీటుగా ప్రైవేట్ పాఠశాలలు..

**ఇల్లందు అర్బన్, జూలై 26, ప్రభాతవార్త:**

పెద్ద పెద్ద నగరాల్లోని కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఇల్లందు డివిజన్ లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ట్రస్మా రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్ అన్నారు. ట్రస్మా అనుబంధ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇల్లందు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శనివారం స్థానిక 14 నెంబర్ బస్తిలోని మార్గదర్శిని హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార ప్రకటనల ముందు తమలాంటి తక్కువ బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పౌర సమాజం కార్పొరేట్ విద్యాసంస్థలతో బడ్జెట్ తక్కువ ఉన్న పాఠశాలను పోల్చి చూడొద్దని కోరారు. తాము జీవనోపాధి పొందుతూ, అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. దాంతోపాటు సంపూర్ణ



అక్షరాస్యత కోసం తమ వంతు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా నాయకులు నామ సుధాకర్, డాక్టర్ సుధాకర్, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మహేందర్, సర్వేశ్వరరావు, రాంచందర్, ఒంగూరి శ్రీను, రామకృష్ణ, సుధాకర్, సాయి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ సక్సెస్..

**ఇల్లందుటౌన్, జులై 26, ప్రభాతవార్త:**

పట్టణంలోని రైటర్ బస్తికి చెందిన ఖ్యాతి అనే పేషెంట్ కు శనివారం ప్రభుత్వ ఈ ఎన్ టి వైద్యురాలు రవి తేజస్వి ఆధ్వర్యంలో చేసిన ఆపరేషన్ సక్సెస్ అయిందని ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డా. హర్షవర్ధన్ తెలిపారు. ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న పేషెంట్ కు డాక్టర్ రవి తేజస్వి వంకర పోయిన ముక్కు దూలము సరి చేసి, పెరిగిన కండ తొలగించడం జరిగిందన్నారు. ఈ సర్జరీ కోసం పేషంట్ తల్లిదండ్రులు ఖమ్మంలో ఈ ఎన్ టి డాక్టర్ ను సంప్రదించగా సర్జరీకి రూ. 40 వేలు ఖర్చు అవుతుందని, పరీక్షలు చేసి చెప్పారని తెలిపారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అందించిన చేయూత,



డిసిహెచ్ఎస్ డాక్టర్. రవి బాబు సహాయ సహకారాలతో అత్యంత క్లిష్టతరమైన, ఖర్చుతో కూడిన సర్జరీలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పద్ధతిలో జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి తేజస్వి, నర్సింగ్ సూపరిండెంట్ ఫర్జానా, హెడ్ నర్సు భారతి, నర్సింగ్ ఆఫీసర్ లలితలను అభినందించారు.

# సింగరేణి ఉద్యోగులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా ఉచిత ప్రమాద భీమా సౌకర్యం

**ఇల్లందు, అర్బన్, జూలై 25, ప్రభాతవార్త :**

సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కార్మికులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా అందించే ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం వి కృష్ణయ్య కార్మికులకు సూచించారు. ఈ సందర్భంగా శనివారం ఇల్లందు ఏరియాలోని జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఇంతకుముందు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా కార్పొరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమా కింద నుంచి కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు బ్యాంకు వారు ఇచ్చే విధంగా ఒప్పందం చేయడం జరిగింది. అదేవిధంగా సూపర్ సాలరీ అకౌంట్ స్కీం క్రింద



మార్చుకున్నట్లయితే పది (10) లైఫ్ ఇన్సురన్స్ ప్రమాద బీమా వర్తించే విధంగా సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీని దృష్ట్యా పంజాబ్ నేషనల్ బ్యాంక్ యా నందు శాలరీ ఎకౌంటు కలిగిన ఉద్యోగులు తమ ఎకౌంటును పంజాబ్ నేషనల్ సూపర్ శాలరీ ఆకౌంటు స్కీం క్రింద సంబంధిత బ్యాంకు శాఖ నందు మార్చుకొని ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందగలరని తెలియజేశారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు...

**- నియోజకవర్గంలో 4130 కొత్త కార్డులు...**

**- పదేళ్ల తెల్ల కార్డుల నిరీక్షణకు తెరపడింది..**

**- రేషన్ కార్డులు పంపిణీలో ఎమ్మెల్యే...**

***సత్తుపల్లి జులై 26 ప్రభాతవార్త :***




పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పేదవాడికి ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, నేడు ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవాడికి తెల్ల రేషన్ కార్డు పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు అన్నారు. ఒక్క సత్తుపల్లి నియోజకవర్గంలోని తొలి దశలో 4130 కొత్త రేషన్ కార్డులు పేదవాడికి ఇస్తున్నామని, ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూ ఉంటుందని నిరుపేదలైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వనున్నామని ఆమె అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు రైతు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం లబ్ధిదారులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కావాలన్నా,సన్నబియ్యం కావాలన్నా,విద్యార్థులకు స్కాలర్షిప్ కావాలన్నా, ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా, తదితర గవర్నమెంట్ పథకాలు కావాలన్నా తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలి, కానీ గత ప్రభుత్వం లో రేషన్ కార్డు ఇస్తే పై పథకాలన్నీ అర్హులవుతారనే దుర్బుద్ధితో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, మీ దీవెనలతో వచ్చిన ఇందిరమ్మ పాలనలో కుటుంబానికి గుర్తింపు ఉండాలని ప్రతి పేదవానికి ఈ రేషన్ కార్డు ఇస్తున్నామని ఆమె అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు మాయమాటలు చెప్పి కాలం వెల్లదీశారని పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆమె ఆరోపించారు. సత్తుపల్లి నియోజకవర్గ లో అర్హత ఉన్న ఏ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు రాలేదని వస్తే అధికారులపై చర్యలు తీసుకోవటానికి ఆలోచించమని ప్రజలే ముఖ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్న పేదవాడి కళ ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారాలతో నేడు ప్రజలకు రేషన్ కార్డులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టివాళ్ళ కళ నెరవేర్చడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉండి మీకు కావలసిన అవసరాలని 24 గంటలు మీ అభివృద్ధి సంక్షేమం కోసం సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ తెల్ల రేషన్ కార్డుల ఖమ్మం జిల్లాలో 20వేల పేద ప్రజలకు ఇవ్వనున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు. ఈ రేషన్ కార్డు తో ప్రతి పథకానికి ప్రభుత్వం అనుసంధానం ఉండటం వల్ల పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కార్యక్రమం నిరంతర ప్రక్రియని, అందనవారు మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ రేషన్ కార్డు తీసుకున్న వారికి ఈ నెల నుండే రేషన్ ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్, కళ్ళు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు, ఫారెస్ట్ రేంజర్ స్నేహలత, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు, గాదె చెన్నారావు, చల్లగుల్ల నరసింహారావు, మందపాటి పద్మావతి జ్యోతి, పింగళి సామేలు, కమల్ పాషా, అధికారులు అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సమస్యల పరిష్కారంకై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

**- మున్సిపల్ కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలి**


**ఇల్లందు, అర్బన్, జులై 25, ప్రభాతవార్త :**




మున్సిపాలిటీలు పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వీరికి వేతనాలు ప్రభుత్వం ద్వారానే చెల్లించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం మున్సిపల్ మేనేజర్ అంకుషావలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వేముల గురునాథం లు మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులు తమ ఆరోగ్యాలు పాడు చేసుకుని ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే కార్మికుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయ చూపి కనీస వేతన చట్టం అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు మున్సిపాలిటీలో వినాయక చవితి దసరా ఉత్సవాల పేరుతో లక్షల రూపాయలు దుబారా చేస్తున్నారని అన్నారు. కార్మికుల జీతాలు బొట బోటిగా మున్సిపాలిటీ ఆదాయ మీద వెళ్లడం కష్టంగా మారిందన్నారు. పాలకుల నిర్ణయం ప్రస్తుత అధికారుల సహకారంతో వేతనాలు నాలుగు నెలల నుండి సరైన సమయంలో తీసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 15 కార్పొరేషన్లు 130 మున్సిపాలిటీలు ఉన్నాయని 15 మున్సిపాలిటీలు96 ప్రాపర్టీ ట్యాక్సీ వసూలు చేసిన జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ఉన్నార ని, వారన్నారు. దీనివల్ల అధికారులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇట్లాంటి మున్సిపాలిటీలకు నేరుగా మున్సిపాలిటీ, ఆదాయాన్ని ప్రభుత్వం తీసుకుని ప్రభుత్వమే నేరుగా ఒకటో తారీకు జీతాలు చెల్లించే విధంగా జిల్లా ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని వారు గుర్తు చేశారు. ఈనెల 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈధర్నా వినతి పత్రం కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందుపట్ల నాయకులు సయ్యద్ రంజాన్, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు, యూనియన్ అధ్యక్షులు నాయినీ కృష్ణ, మున్సిపల్ రాష్ట్ర నాయకులు సిహెచ్ కుమార్, బోయపోతుల వెంకన్న, ఉమా, రాములు రామచంద్రయ్య, వీరస్వామి గుర్రం స్వామి, తడి పొడి చెత్త టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ రఫీ, నామాల రాజేష్, కాసిం,నాగరాజు పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక రెడ్డిపై కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు...

**సత్తుపల్లి జులై 26 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణ లను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రింగు సెంటర్ నుంచి కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ వరకు తరలి వెళ్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై నిరసన తెలియజేస్తూ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో చల్లగుల్ల నరసింహారావు, మానుకోట ప్రసాదు, పింగళి శామ్యూల్, కమలపాషా, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సిపిఐ 3వ జిల్లా మహాసభలు






**పేదలకోసం కమ్యునిష్టు పార్టీ పుట్టింది: కూనంనేని**

**దేశ రాజకీయాల్లో మార్పు అవసరం: పువ్వాడ**

*అశ్వారావుపేట రూరల్, జ్యూలై 26 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు శనివారం అశ్వారావుపేట నియోజకవర్గకేంద్రంలోని మియాజానీ నగర్ (శ్రీశ్రీ కళ్యాణ వేదిక) వద్ద పోటు ప్రసాద్,బందెల నర్సయ్య, ఏపూరి బ్రహ్మం, యార్లగడ్డ భాస్కర్ రావు, మెమోరియల్‌హాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముందు పార్టీ పతాకాన్నిసిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఎగురవేసి, మృతవీరుల స్మారకస్థూపాన్ని ఆవిష్కరించి నివాళ్లర్పించారు. అమర వీరుల స్మారక జ్యోతినిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్లోజు అయోధ్య అందుకున్నారు. ఈ క్రమంలోసిపిఐ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుమాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లవుతోందని, ప్రజల కోసం, పేదల కోసం

కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, కానీ నేడు దేశంలో ఉన్న చాలా పార్టీలుఅధికారం కోసం మాత్రమే పుట్టాయని చెప్పారు. సమాజంలో కారు చీకట్లు అలుకున్నవేళ కాంతి రేఖగా ఉండేదే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. కమ్యునిస్టుల అవసరంపెరుగుతోందని ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని,దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానేఅనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. అదేవిధంగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌సి పువ్వాడ నాగేశ్వరావుమాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో మార్పులు తప్పని సరిగా జరగాలని, దేశఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో గణనీయమైన పురోగతి సాధించాలంటే ప్రస్తుతంబిజిపి పోకడలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతకమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు కావస్తుందోని, నాటిస్వతంత్రోధ్యమ నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన సిపిఐకేఉందన్నారు. ఈ తరం యువత రాజకీయాల పట్ల అసక్తి కనబరిచి ప్రత్యక్షరాజకీయాల్లోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నలికంటిసత్యం, భాగం హేమంతరావు, ఎస్‌కె షాబీర్‌పాషా, మోలానా, వాసిరెడ్డిసీతారామయ్య, దండి సురేష్, సయ్యద్ సలీమ్, ఎండి మునీర్, దారయ్య,పుల్లారెడ్డి, గన్నెన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర బైకుల దొంగ అరెస్టు..






**. నాలుగు బైకులు స్వాధీనం**


*ఆలేరు, జూలై 26 ప్రభాతవార్త*

హైదరాబాదు వరంగల్ జాతీయ రరిదారిపై ఆలేరు శివారులో శనివారం బైకుల దొంగ పోలీసుకుల పట్టుబడ్డాడు. నాలుగు బైకులను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్ కు పంపారు. అలేరు ఎస్ హెచ్ ఓ ఎం. కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా నారాయణపురంకు చెందిన కంప విజయ్ బుల్లెట్ పై, జనగామ జిల్లాకు చెందిన మరో మైనర్ బాలుడు ఆక్టివా వాహనంపై జనగామ నుంచి హైదరాబాదు వెళ్తున్న క్రమంలో శనివారం ఉదయం ఆలేరు సమీపంలో జాతీయరహదారిపై పోలీసులు తనిఖీచేశారు. రెండు వాహనాలకు నెంబరు ప్లేట్లు లేక పోవడంతో ఆర్సి పత్రాలను అడగడంతో దొంగతనం చేసిన వాహనాలని చెప్పడంతో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా జనగామ సమీపంలో చెట్ల పొదల్లో దాచిన మరో రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీన పర్చుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. నిందితుడి నేర చరిత్ర విజయ్ చిన్నతనంలోనే తల్లి మృతి చెందింది. తండ్రి మరొక మహిళను పెళ్లిచేసుకున్నారు. విజయ్ వరంగల్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పనిచేసేవాడు. ఈక్రమంలో దురలవాట్లకు లోనై డబ్బులు సులువుగా సంపాదించేందుకు దొంగగా మారాడు. 2019లో వరంగల్ లోని ఒక దేవాలయంలో జరిగిన దొంగతనం కేసులో అరెస్ట్ అయి జైలుశిక్ష అనుభవించాడు. జైలునుంచి విడుదలయ్యాక రెండు సంవత్సరాలలోనే వరంగల్, హనుమకొండ జిల్లాలో 50కి పైగా బైకులు దొంగిలించాడు. మరోమారు జైలు జీవితం గడిపి గత నెల జూలై 17వ తేదీన జైలు నుంచి విడుదలయ్యాడు. విడుదలైన పక్షం రోజుల్లోనే ఆలేరు జనగామ భువనగిరి లో నాలుగు బైకులు ఎత్తుకెళ్లాడు. నిందితుడు విజయ్ పాటు పట్టుబడిన మరో జువైనల్ వారి తల్లితండ్రుల సమక్షంలో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. నిందితుడి పట్టివేతలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ ఐ ఎన్. వినయ్ కుమార్కా నిస్టేబుల్ ఎం. మహేష్ సి. హెచ్, చంద్రశేఖర్, యాదాద్రి జోన్ డిసిపి అభినందించారు. ఏ ఎస్ ఐ ఆంజనేయులు, కిరణ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ లో జోరుగా సాగుతున్న నిషేధితగుట్కా వ్యాపారం...

**..!! చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు....**

*..!! ప్రభాతవార్త నకిరేకల్ జూలై 26*





నకిరేకల్ పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న నిషేధిత గుట్కా అక్రమదారులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు నకిరేకల్ కు చెందిన ఒక వ్యాపారస్తుడు నకిరేకల్ నుండి కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అషాపులకు సప్లై చేస్తున్నాడు, నిత్యం బైకు పైన కిరాణా షాప్ లకిహోటల్,పాన్ షాప్ డబ్బా వాళ్లకి హోల్సేల్ రిటైల్ గా ఎక్కువ ధరలకు అమ్ముతున్నాడు, బైక్ పై అమ్మేవారిని వార్త రిపోర్టర్ ప్రశ్నించగా మాకు అన్ని లైసెన్స్ లు ఉన్నాయని విక్రయించడానికి పర్మిషన్ ఉన్నదనిచెబుతున్నాడు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని వాదిస్తున్నాడు,విద్యార్థులు యువకులు అంబర్, జోడబాయల్,పాన్ పరాగ్, పాన్ మసాలా, పొగాకు తంబాకు వంటి వాటిని తినటం వల్ల నోటి క్యాన్సర్, కాలేయానికి గుండెకు సంబంధించిన వ్యాధులు, దగ్గు,దమ్ము,ఉబ్బసం,వ్యాధులుఎక్కువగావచ్చేఅవకాశాలు ఎక్కువగాఉన్నాయని డాక్టర్లు చెప్తున్నారు, పాన్ షాప్ డబ్బావాళ్లు సిగరెట్లలో గంజాయి పెట్టి సిగరెట్టు రహస్య,కోడ్తోఅమ్ముతున్నారని,ఆనోట ఇ నోట వినిపిస్తున్నాయి, ఇలాంటి నిషేధిత గుట్కాలు తిని ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని యువత పెడదారి పడుతూ తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా నిషేధిత గుట్కా వ్యాపారుల దగ్గరచేతులు తడుపుకొని వెళ్లి పోతున్నారని ప్రజలు చెబుతున్నారు, మాదకద్రవ్యాలు అమ్మే వారిపై వ్యాపారస్తులకు అండగా ఉంటున్న అధికారులపై తగు చర్యలు తీసుని, గుట్కా వ్యాపారాన్ని నిషేధించాలని వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:*

డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్‌కు డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి**

*కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు



న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాములు నాయక్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

## - సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్




వైరా జూలై 26 ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గత సంవత్సరం వరదల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ శాశ్వతంగా వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని గత సంవత్సరం జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైరా పట్టణంలో మాస్టర్ ప్లాన్ తో డ్రైనేజీ నిర్మించాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ శాఖ 2 సమావేశం పారుపల్లి చంద్రశేఖర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇందిరమ్మ కాలనీ వరద ముంపుకు గురికావడం వలన రోజువారి కూలి మీద బ్రతికే నిరుపేదలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వరదలు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులు పర్యటనలు చేయడం, హామీలు గుప్పించడం, అక్కడి పేదలను తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలించడం, తర్వాత మర్చిపోవడం పరిపాటిగా జరుగుతుందని విమర్శించారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలు వలన ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద నీటి ప్రవాహం పెరిగిందని, గత సంవత్సరం వరదల సమయంలో వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ కాలనీ వరద ముంపుకు గురికాకుండా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ఏరియాల్లో వర్షాలు వచ్చినప్పుడు మురుగు నీరు ఇండ్లలోకి వచ్చి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని మురుగు నీటి వలన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీలను శుభ్రం చేయాలని పారిశుద్ధ్యం పనులకు మేరుగు పరచాలని తరుచూ ఫాగింగ్ చేయాలని కాల్లి స్థలాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, సీనియర్ నాయకులు మాడపాటి మల్లికార్జున్ రావు, మాడపాటి రామారావు, మాడపాటి సుజాత, సామినేని నరసింహారావు, తెజావత్ రాము, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అవగాహన



తల్లాడ, జులై 26, ప్రభాతవార్త:

తల్లాడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అధ్వర్యంలో శనివారం సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అందరూ తమ హెడ్ క్వార్టర్ లో ఉంటూ సమయ పాలన పాటించాలని, ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ ఆర్ డి డి కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే పీహెచ్ సి కి పంపాలని, ప్రతీ జ్వరం కేసులను పూర్తీ తగ్గే వరకు 3 నుండి 4రోజుల వరకు పర్యవేక్షించాలన్నారు. ప్రతీ రోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయం చేసుకోవాలని, ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలని, సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ప్రజలకూ అవగాహన కల్పించారు. ఎంపీడీవో ఏ.సురేష్ బాబు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాలలో నిత్యం పరిషత్ పర్యటిస్తూ ఎటువంటి పారిశుధ్య సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ సింధు ఏఈ సింధు మాట్లాడుతూ మంచినీటి పైపులలో ఈ గ్రామాలలో ఎక్కడైనా లీకులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఈ సమావేశం లో హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ యూన్సీ లక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి




తల్లాడ, జులై 26, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ 31న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం తల్లాడ మండల కేంద్రంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్ మియా, సిహెచ్ రామకృష్ణ, సిహెచ్ రాఘవ, జి శ్రీను, సిహెచ్ సైదులు, నాగేశ్వరరావు, నరేష్, రాఘవ, రమణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియ కొరత తీర్చాలి

## - రైతు సంఘం



కారేపల్లి జులై 26 ప్రభాతవార్త :

పంటలకు యూరియా కొరతను రైతలను వేధిస్తుందని దానిని వెంటనేతీర్చాలని తెలంగాణరైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకంబరం, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడికాపులు కాస్తున్నారన్నారు. కారేపల్లి మండలంలో యూరియా ను కారేపల్లిలో ఉన్న సొసైటీ, రైతు ఆగ్రోస్ ల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూరప్రాంత్రాలైన రేలకాయలపల్లి, చీమలపాడు, కమలాపురం, మాధారం రైతులు మండల కేంద్రానికి వచ్చే లోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, ఎరిపోతు భద్రయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

**కారేపల్లి, జులై 26 ప్రభాతవార్త :** దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 28వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమితి గాను వేలంలో పాల్గొనువారు లక్ష రూ. ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. హెచ్చు పోటదారులకు లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. బహిరంగ వేలంను ఆలయ ప్రాంగణంలో 28వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

తల్లాడ, జులై 26, ప్రభాతవార్త:



వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అన్నారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తల్లాడ మండల మహాసభ దొడ్డ కృష్ణయ్య భవన్ లో పులి కృష్ణయ్య, షేక్ నన్నేసా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. కూలీల రక్షణకు, భద్రతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులుగా మన్నెపల్లి రామారావు, పులి కృష్ణయ్య ఎన్నికైనారు. మరో 18మందితో నూతన కమిటీ ఎన్నికయింది. ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వర రావు, ఎం మోహన్ రావు, సంఘ నాయకులు చల్లా నాగేశ్వరరావు, ఆదూరి జీవరత్నం, షేక్ నన్నేసాహెబ్, మహిళలు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# అడ్డంగా ఫ్లెక్సీ మనవీయమేనా..?

కొణిజర్ల జూలై 26 ప్రభాతవార్త :



ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందు భాగంలో ఫ్లెక్సీ కట్టడం మానవీయమేనా అని పలువురి విమర్శ. మండల పరిధిలో పెద్దగోపతి గ్రామంలో శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గ్రామ సెంటర్లో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు భాగంలో కట్టినారు. అట్టి ఫ్లెక్సీ మరుసటి రోజు శనివారం సాయంత్రం వరకు తీయకపోవడంతో అటుగా వెళ్తున్న కొందరు ఇదేంటి విడ్డూరం ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని కాకపోతే వేరే చోటు ఎక్కడా లేనట్లు, ఇలా అడ్డంగా కట్టడం అంబేద్కర్ ని అవమానించడమేనని విమర్శిస్తూ, ఇలా ఫ్లెక్సీ కట్టడం మానవీయమేనా అని కట్టిన వారు పునరాలోచన చేయాలని, వెంటనే తొలగించి ఆ మహనీయునికి నివాళులర్పించాలని పలువురు కోరుతున్నారు.




# కేంద్ర పథకాల అమలు తీరును తనిఖీ చేసిన ఎన్,ఎల్,ఎం, టీం...

**సత్తుపల్లి జూలై 26 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ పథకాలు, పనులు గ్రామాల్లో జరిగాయా లేదా అవి ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదో తెలుసుకోవటానికి ఢిల్లీ నుంచి ఇద్దరు సభ్యులు గల బృందం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సత్తుపల్లి మండలంలో శనివారం పర్యటించి ఆయా పథకాలు అమలు తీరును ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలైన జాతీయ ఉపాధి హామీ పథకం, వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, పంచాయతీలలో రోడ్ సైడ్ ప్లాంటేషన్స్, ఫీడర్ ఛానల్, పూడిక తీత పనులు, ఆర్టికల్చర్ పామాయిల్ ప్లాంటేషన్ పనులు, కమ్యూనిటీ సోప్ పిట్, ఇంటి నిర్మాణాలు, సీసీ రోడ్లు



కమ్యూనిటీ ప్లాంటేషన్ లో తదితర అమలు చేసిన పనులు, జరుగుతున్న పనులను, ఎన్ ఎల్ ఎం టీం సభ్యులైన డాక్టర్ డిడి గరుడ, ఎన్ అశ్విన్ గోపాల్, లు కాకర్ల పల్లి, నారాయణపురం, గంగారం, గ్రామపంచాయతీలో పైన తెలిపిన పనులు తీరును పై ఇద్దర సభ్యులు గల బృందం పరిశీలించి ప్రజల నుంచి వివరాల అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం పనులు కేంద్రం ప్రవేశ పెట్టడం వల్ల తమకు పనులు లేని సమయంలో ఈ పథకం ఎంతో ఉపాధి కల్పిస్తుందని, దీన్ని 100 రోజుల పని దినాలనుంచి 150 రోజులు వరకు పెంచాలని మహిళలు ఢిల్లీ నుంచి వచ్చిన బృందానికి వివరించారు. వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు మహిళకు హామీ ఇచ్చారు. వీరితోపాటు కల్లూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ డి ఈ ఈ వెంకటేశ్వరావు, ఏపీవో బాబురావు, అయ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు ఉపాధి హామీ కూలీలు గ్రామ సంఘ సభ్యులు హాజరైన వారిలో ఉన్నారు.

# గిరిజనుల ఇల్లు కట్టకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులు...

## - కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చిన సిపిఐ బృందం

**సత్తుపల్లి జూలై 26 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం చెరుకుపల్లి, తుమ్మల నగర్, గ్రామంలో గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఉండి గత 30 సంవత్సరాలు గా అక్కడ నివాసం ఉంటున్న వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లి వచ్చిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని శనివారంకలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా తుమ్మల నగర్ లో గిరిజనులు పోడు కొట్టి వ్యవసాయం చేసుకుంటూ కొంత భాగంలో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. పోడు కొట్టిన భూముల్లో పత్తి, కంది, పెసర, లాంటి పంటల పండించుకుంటుండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో అ భూముల్ని స్వాధీనం చేసుకునేందుకుప్రయత్నించగా గిరిజనుల అడ్డుకుంటే వారిపై అక్రమంగా కేసులు పెట్టారని దండు తెలిపారు. ఆ తర్వాత 2002 సంవత్సరంలో గిరిజనులు ఇళ్లకు పట్టాలు



మంజూరయ్యాయని 40 మందికి పైగా పట్టాలు పొంది ఉన్నారని అటు ఇళ్లలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గిరిజనులు ఇల్లు కట్టుకుంటుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారని దీని పరిశీలించి గిరిజనులకు న్యాయం చేయాలని దండు ఆదినారాయణ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించినకలెక్టర్ ఆర్డిఓ కి వాటి లెటర్ ను ఫార్వర్డ్ చేసి గిరిజన ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గిరిజనులు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి వీరభద్రం పాలకుర్తి వీరయ్య తాౖటాజులు గడ్డం రాజులు తాటి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువ సేవా సమితిచే నిరుపేద విద్యార్థికి టెస్ట్ బుక్స్ గైడ్స్ వితరణ...

**సత్తుపల్లి జూలై 26 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థికి యువ సేవా సమితి ముందుకొచ్చి టెక్స్ట్ బుక్స్ గైడ్స్ ను అందించడం జరిగింది. స్వర్గీయ జాలాది అనంతరామయ్య కుమార్తెలు వైష్ణవి, శ్రీ మై లు ముందుకు వచ్చి పేద విద్యార్థికి అందించడం జరిగింది...



ఈ సందర్భంగా ఫౌండర్ జొన్నలగడ్డ రాజు మాట్లాడుతూ ప్రత్యేకంగా వైష్ణవి,శ్రీమయ్య లు ముందుకొచ్చి సహాయం చేసినందుకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నాకున్న దాంట్లో నాతోటి చెల్లికి విద్య పరంగా సహాయం చేయటం అందరికీ ఆదర్శమని సమాజంలో ఉన్న విద్యార్థులు యువతీ యువకులు వీళ్ళని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ సేవా సమితి డైరెక్టర్ నరేష్,సిద్దారం సభ్యులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మామిడి చెట్లు నరికివేత

## - మరో ఫైనాన్స్ వ్యాపారి ఆగడాలు

## - న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు

**కల్లూరు, జూలై 26, ప్రభాతవార్త:**



కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో ఓ ఫైనాన్స్ వ్యాపారి శనివారం (సెల్ రిజిస్ట్రేషన్ గల భూమిపై) ఓ మామిడి తోటలో అక్రమంగా తన అనుచరులతో ప్రవేశించి (సెల్ రిజిస్ట్రేషన్ గల భూమిపై) ఓ మామిడి తోటలో అక్రమంగా తన అనుచరులతో ప్రవేశించి దౌర్జన్యంగా విలువైన మామిడిచెట్లు నరికించిన సంఘటన వెలుగు చూసింది. ఈ సంఘనటపై సదరు (మామిడి తోట) భూమి యాజమాని మానాల రవికుమార్, యశోద కళ్యాణి దంపతులు విలేకరులకు తెలిపిన సమాచారం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కల్లూరు పట్టణానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి తోకచిచ్చు ఆంజనేయరాజు వద్ద 2014 వ సంత్సరంలో చంద్రుపట్ల గ్రామంలో తమకు గల సర్వే నెం 87/ఉ/అ/ఆ ప్రకారం 13 గంటల మామిడి తోట ఉన్న భూమిని, తమ అవసరాల నిమిత్తం రూ. 3.50 లక్షలకు సెల్డజిస్ట్రేషన్ చేయించుకుని నగదు ఇచ్చాడని బాధితులు యశోద, రవి కుమార్లు తెలిపారు. ఇలా ఇరువురు మధ్య కుదిరిన ఒప్పదం ప్రకారం పై నగద ను వడ్డీతో సహా చెల్లించేందకు తాము 2014 సంత్సరంలో ముందుకు రాగా ఫైనాన్స్ వ్యాపారి వడ్డీ కింద తీసుకున్న నగదుతో పాటుగా వడ్డీకి ఆ భూమి విలువ సరిసమానమని అంటూ తమవడ్డీ కింద తీసుకున్న నగదుతో పాటుగా వడ్డీకి ఆ భూమి విలువ సరిసమానమని అంటూ తమ భూమిని అక్రమించుకునుందుకు సిద్ధమైనాడని బాధితులు వివరించారు. ఫైనాన్స్ వ్యాపారి తోకచిచ్చు ఆంజనేయరాజు వద్దకు తాము పలు మార్లు ఫైనాన్స్ కింద తీసుకున్న నగదుతో పాటుగా వడ్డీ చెల్లించేలా వెళ్లగా అందుకు నిరాకరిస్తూ ఆ భూమి తమదేనని సదరు ఫైనాన్స్ వ్యాపారి పలు విధాలుగా వేధింపులకు పాల్పడినట్లు బాధితులు రవికుమార్, యశోద కళ్యాణిలు విలేకరులకు వివరించారు. ఇలా శనివారం మధ్యాహ్నం సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తమ మామిడి తోటలో అనుచరులతో ఫైనాన్స్ వ్యాపారి ప్రవేశివించి అక్రమంగా చెట్లు నరికించాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తోటలో ఉన్న చెట్లను నరుకుతుండగా తమపై ఫైనాన్స్ వ్యాపారి దౌర్జన్యంకు పాల్పడినట్లు బాధితులు విలేకరులకు తెలిపారు. ఇలా ఫైనాన్స్ కింద తీసుకున్న నగదు రూ.3.50 లక్షలకు గాను వడ్డీతో సహా కలిపి చెల్లించక పోతే ఆ భూమి స్వాధిన పరచుచుకుంటానని ఫైనాన్స్ వ్యాపారి బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు మానాల రవికుమార్, యశోద కళ్యాణిలు తెలిపారు. ఇలా తమపై ఫైనాన్స్ వ్యాపారి పాల్పడుతున్న వేధింపుల నుం చికాపాడుతూ న్యాయం చేయాలని వారు స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# తరుణ వ్యాధులపై సమీక్ష

**కల్లూరు, జూలై 26, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, చెన్నూరు, ఎంపీడీవో కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో వైద్యులు నవ్య కాంత్ తబస్సుమ్ లు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం నుంచి గ్రామాల్లో ప్రతిరోజు జ్వర సర్వే నిర్వహించాలని జ్వర పీడితుల ను గుర్తించి ప్రభుత్వాసుపత్రికి తరలించాలని దోమలు పెరగకుండా కుట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని ప్రతిరోజు ఆశ ఆరోగ్య కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది కార్యదర్శులతో స్థానిక ఉద్యోగులతో పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయాలని వైద్యులు తోపాటు ఎంపీడీవో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో సమీక్షలు నిర్వహిస్తున్నారు.


# సాగర్ ఆయకట్టులో చిగురించిన ఆశలు

## - ఆనందంలో రైతులు..

**కల్లూరు, జూలై 26, ప్రభాతవార్త:**



కల్లూరు సర్కిల్ పరిధిలోని 10 మండలాలలో సాగర్ ఆయకట్టు పరిధిలో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న మండలాలలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, మధిర , ఎర్రుపాలెం, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాలలో ఆయకట్టు పరిధిలో ఉన్న1,79,682 ఆయకట్టు ఉండగా ఈ సంవత్సరం మే నెలలో అడపాదడపా కురిసిన వర్షాల తర్వాత మళ్లీ వర్షం రాకపోవడంతో నిరాశలో ఉన్న రైతులు జూలై నెల లో భారీ వర్షాలు కురుస్తూ ఉండడం సాగర్ పూర్తిస్థాయిలో నిండటంతో ఆయకట్టు పరిధిలోని పూర్తిస్థాయిలో నీరు విడుదల సీతారామ ప్రాజెక్టు నీరు కూడా విడుదల కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తూ ఖరీఫ్ పంట పూర్తి స్థాయిలో పండుతుందని ఆశలు రైతుల్లో వ్యక్తం అవుతుంది. ఖరీఫ్ సీజన్లో వేసే పంటలకు పూర్తిస్థాయిలో నీరు సరిపోతుందని అధికారులు తెలియపరుస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో 1,50,000 మంది రైతులు ప్రస్తుతం ఆయకట్టు పరిధిలో వరి అధికంగా సాగు చేస్తుండగా మిగతా పంటలు పత్తి ,మిర్చి, పంట సాగు చేస్తున్నారు. దీనికి గాను నీటిపారుదల శాఖ ఎస్.ఈ వాసంతి ప్రత్యేక పర్యవేక్షణతో నీటిని వృధా కాకుండా సిబ్బంది తో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దీనికిగాను రైతులు ఒక్కో ఎకరానికి 30 వేలు పెట్టుబడితో వరికిసిద్ధమై ఉన్నారు. జూన్ నెలలో నిరాశతో ఉన్న రైతులు జూలై నెలలో ఆనందంలో ఉన్నారు. ఖరీఫ్ లో కష్టాలు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు నీరు పుష్కలంగా అందిస్తామని అధికారులు తెలుపుతున్నారు.



## ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ చర్యలు చేపట్టాలి

**- సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలి**

**- డి.ఎల్.పి.ఓ రాంబాబు వెల్లడి**



**నేలకొండపల్లి జూలై 26 ప్రభాతవార్త :**

ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డి.ఎల్.పి.ఓ రాంబాబు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి మంగాపురం తండా గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ పనులను డి.ఎల్.పి.ఓ రాంబాబు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి, ఆశా వర్కర్లకు ఆయన తగిన సూచనలు చేసారు. అనంతరం, నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నందు స్పెషల్ శానిటేషన్, సీజనల్ డిసీజెస్ విషయమై ఏఎన్ఎం లతో అవేర్నెస్ సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎల్.పి.ఓ రాంబాబు మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ఏమైనా ఉన్నాయా లేదా అనే విషయమై తరచు పరిశీలించాలని ఆయన చెప్పారు. ఎక్కడైతే జ్వరాల కేసులు ఉన్నాయో అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రతిరోజు జ్వరాల నివారణకు చేపట్టిన చర్యలను వివరిస్తూ మధ్యాహ్నం రెండు గంటలకల్లా మండల్ అధికారికి సమాచారం ఇవ్వాలని ఆయన చెప్పారు. ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని ఆయన అన్నారు. డెంగ్యూ జ్వరాల పాజిటివ్ కేసులు ఏమైనా ఉంటే తక్షణం చర్యలు తీసుకోవాలని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. సి.హెచ్. సి, పి.హెచ్.సి వైద్య అధికారులు సమన్వయంతో పని చేసి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో ఎం. యర్రయ్య, సి.హెచ్.సి, పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ సనా, డాక్టర్ అర్జున్ గౌతమ్, హెచ్ఇఓ బి.వీరన్న, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు, కాలనీలు,కమ్యూనిటీ లలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**- బ్యాంకులు, ఏటీఎంల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి**

**- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జూలై 26 – ప్రభాతవార్త:**

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా బ్యాంకులు, కాలనీలు, కమ్యూనిటీలలోకి ప్రవేశించే డెలివరీ బాయ్స్ యొక్క వివరాలను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారిని అనుమతించాలని తెలిపారు.ఇంటి యజమానులు తమ ఇండ్లలో అద్దెకు నివసించే వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించుకొని తమ వద్ద పెట్టుకోవాలని తెలిపారు. దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచకూడదని, అదే విధంగా ఇరుగు పొరుగు వారికి, స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.




## 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి**



**కొత్తగూడెం క్రైం, జూలై 26 – ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**- మండల ఏవో రామడుగు వాణి, ఎస్సై నాగరాజుతో కలిసి ఎరువుల దుకాణాల సందర్శన**

**కూసుమంచి, జులై 26 (ప్రభాతవార్త) :**



ఎరువుల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని దుకాణ దారులను మండల ఏవో రామడుగు వాణి కోరారు. శనివారం కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరిక సింగారం (కల్లూరు గూడెం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, కూసుమంచి మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 8 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల విక్రయాన్ని పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను నమోదు చేయాలని, రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ, నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిని అత్యధిక స్థానాల్లో గెలిపించండి

**- మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పిలుపు**

**నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని రామాలయం నందు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల విషయమై పార్టీ నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ఆరేకట్ల కొండలరావు మాట్లాడుతూ త్వరలో గ్రామాలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. గ్రామాలలో యూరియా కొరత లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో భార్య, భర్త ఇద్దరిలో ఏఒక్కరికైనా రెండు లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఏఎంసి మాజీ ఛైర్మన్ సూరపనేని రామకృష్ణ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, నాయకులు అక్కినేని నాగేశ్వరరావు, వంకాయలపాటి పద్మ, కారంగుల వీరబాబు, కోలేటి మస్తాన్ రావు, వీసం శ్రీనివాసరావు, మాగంటి శ్రీనివాస్, అల్లు రాజేందర్, వేమూరి అప్పారావు, మంకెన నాగార్జున, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రారంభం

**- ఈనెల 31 రిజిస్ట్రేషన్‌కు చివరి గడువు**

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి**

**నేలకొండపల్లి జూలై 26 ప్రభాతవార్త :**



2025–26 విద్యా సంవత్సరంలో డిగ్రీ బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యాయని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరటానికి ఇది చివరి అవకాశమని, విద్యార్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. గతంలో దోస్త్ కు అప్లై చేసి ఏ కళాశాల లోను జాయిన్ అవ్వని వారికి, కొత్తగా దోస్త్ లో అప్లై చేయాలనుకుంటున్న విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉన్నదని ఆమె తెలిపారు. దోస్త్ ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూలై 25 నుంచి జూలై 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశముందని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.425లు, ఆగస్ట్ 3వ తేదీన దోస్త్ ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆగస్ట్ 3 నుంచి 6వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, ఆగస్ట్ 4 నుంచి 6వ తేదీ వరకు కాలేజీల్లో కన్ఫర్మేషన్ రిపోర్టు చేయాలని కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్. శ్యామ్ ప్రసాద్ సూచించారు. మరింత సమాచారం కోసం 9885079090, 9550272092 లేదా కళాశాల ఆఫీసును సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు

## రూ.200 కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు

## ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులను త్వరలో ప్రారంభిస్తాం

## 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 26 ప్రభాత వార్త**

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం నగర పాలక సంస్థ 3వ డివిజన్ నందు ఎల్.ఆర్.ఎస్. నిధులు 50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 50 లక్షల టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈనాడు బైపాస్ రోడ్డు నుంచి బల్లెపల్లి వరకు కోటి 80 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, బల్లేపల్లి ఎస్సీ కాలనీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తన ఆప్త మిత్రుడు జగన్ లేకుండా డివిజన్ 3 లో సమావేశం ఏర్పాటు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. జగన్ ఆశయాలను తన పదవి కాలంలో తప్పనిసరిగా పూర్తి చేస్తానని, ప్రజల సౌకర్యార్థం జగన్ కు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తానని మంత్రి అన్నారు. డివిజన్ 3 కు సంబంధించి ప్రతి పని చేస్తామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీన గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, డ్రైయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి ఇప్పటివరకు 200 కోట్లరూపాయల విలువ గల పనులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద మరో 150 కోట్లు ఖమ్మం కార్పొరేషన్ కు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదనలు పంపానని, ఆగస్టు 15 నాటికి కనీసం మరో 100 కోట్లు మన నగరానికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో 280 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు, 160 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఖమ్మం నగరంలో భూ గర్భ డ్రైనేజీ కోసం 200 కోట్ల మంజూరు చేశామని, నగరం లో మరో 220 కోట్లు అమృత్ నిధులు తీసుకొని వచ్చి తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తామని, విలీన గ్రామంలో మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మనల్ని నమ్ముకున్న ప్రజల కోసం ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలు 200 కోట్ల ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పూర్తి చేసుకున్నారని, మహిళలు నెలకు సరాసరి 3 వేల రూపాయలు ఆదా చేస్తున్నారని, ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు 6700 కోట్ల రూపాయలు చెల్లించిందని అన్నారు. విద్యార్థులకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టామని, గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీ భారం కూడా అధికంగా ఉందని అన్నారు. రైతులకు సన్న రకం ధాన్యంపై క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో కూడా సన్నబియ్యం పెడుతున్నామని అన్నారు. పాఠశాలలను మహిళా సంఘాల ద్వారా బాగు చేస్తున్నామని, పిల్లల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్, పెట్రోల్ బంక్ వంటి అనుకూలంగా ఉన్న ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ. 3వ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ మంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నగరంలో అన్ని సౌకర్యాలతో 3వ డివిజన్ ను ఆదర్శవంతంగా తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. 3వ డివిజన్ లో సీసీ రోడ్డు , డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. నగరంలో రోడ్లు, ఫుట్ పాత్, పార్కు, డ్రైయిన్ వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామాల్లో అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్, ఏసీపీ వసుంధర, విద్యుత్ శాఖ డిఇ రామారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులను వరించిన ఇందిరమ్మ

## బుర్ర మణియమ్మతో పాటు మరొకరికి మంజూరు పత్రాలు

## వార్త కు స్పందన

**ఎర్రుపాలెం జూలై 26 ప్రభాతవార్త**






ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉండి జాబితాలో చోటు దక్కని ఇరువురు లబ్ధిదారులకు ఇందిర ఇండ్లను మంజూరు చేస్తూ ధ్రువీకరణ పత్రాలను శనివారం అధికారులు అందజేశారు. వార్త దినపత్రిక ఇటీవల ప్రచురించిన "నాయకులను నమ్ముకుంటే ఉన్న గూడుపాయే" అనే కథనానికి సంబంధించి అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి జిల్లా కలెక్టర్కు నివేదికను అందజేసారు. ఇదిలా ఉండగా ఈ అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించడంతో లబ్ధిదారుల ఎంపిక కు సంబంధించి జరిగిన సాంకేతిక తప్పిదాలను సరిచేసి జిల్లా కలెక్టర్ కు అధికారులు నివేదిక అందజేసినట్లు తెలిసింది. అన్ని అర్హతలు ఉన్న బుర్ర మణియమ్మతో పాటు గ్రామానికి చెందిన గుండ్ల సుందరమ్మ కు అర్హత జాబితాలో అవకాశం కల్పిస్తూ ఆ మేరకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తూ ధ్రువీకరణ పత్రాలను శనివారం అందజేశారు. ప్రభుత్వం పేదింటి కల ను సాకారం చేసే దిశగా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కు ప్రాధాన్యతను కలిగించే దిశగా నిర్వహించిన సర్వే మేరకు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నుండి అందిన ప్రొసీడింగ్స్ మేరకు గృహాల నిర్మాణానికి గాను లబ్ధిదారుల స్థలాల్లో ముగ్గు పోశారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జూలై 26, ప్రభాతవార్త:**

సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..జూలై 26న భారత దేశ అఖండ విజయాన్ని మననం చేసుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారని అన్నారు. సైనికులు నిబద్ధత, క్రమశిక్షణ కు మారుపేరని, మనం రోజువారీ చర్యల్లో క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. సైనికుల స్ఫూర్తి యువతలో నిండి వుండాలన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఫ్రీడమ్ పార్క్ లో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎం. చంద్రశేఖర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డిసిపి రామోజీ రమేష్, వింగ్ కమాండర్ సురేంద్ర, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ బాధ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.